# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 23, అక్టోబర్ 2025 16 పేజీలు




## కఠినమైన పాఠ్యాంశాలు నేర్పించేందుకు బుధవారం బోధన

కలెక్టర్ పమేలా సత్పతి

మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలన

2వ పేజీలో...





# కార్తీక మాసం శివకేశవులకు.. ప్రీతికరం

భక్తిశ్రద్ధలతో అభిషేకాలు

మేళ్లచెరువు శివాలయంలో నిర్వహించిన గోపూజ, రుద్రాభిషేకాలు

ఆలయాల్లో ఆకాశ దీపోత్సవం నిర్వహణ

భక్తి పారవశ్యాన్ని చాటుకున్న భక్తులు శివ నామస్మరణతో మారుమోగిన శివాలయాలు

నవంబర్ 20 వరకు కొనసాగనున్న కార్తీకమాస వేడుకలు

ప్రభాతవార్త, పెద్దపల్లి బ్యూరో

మాసాలలో కార్తీక మాసం అత్యంత ప్రాధాన్యతను, విశిష్టతను సంతరించుకుంది. ఎంతో ప్రీతికరమైన, పవిత్రమైన మాసంగా భావిస్తారు. నిష్ట, నియమాలను పాటిస్తారు. కార్తీక మాసంలో ప్రతి సోమవారము మరింత నిష్టగా ఉంటారు. ఆలయాలలో పరమేశ్వరుడి అభిషేకాల లో పాల్గొని భగవంతుడు కృపకు పాత్రులవుతారు. ఉపవాస దీక్షలను సైతం ఆచరిస్తారు. కార్తీక మాసంలో వచ్చే నాలుగు సోమవారాలను అత్యంత పవిత్రంగా భావించి పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారు. బుధవారం కార్తీక మాసం ప్రారంభం కావడంతో ఆలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. వేకువ జామున

2 లో..

# భూ భారతి చట్టంపై.. అవగాహన కలిగి ఉండాలి

విలేజ్ మ్యాప్ ప్రతిరోజు వెంటనే ఉండాలి

గ్రామాలలో జరుగుతున్న ప్రతి విషయం క్షుణ్ణంగా తెలిసి ఉండాలి

ఇస్కో మట్టి అక్రమన తావు లేకుండా ఉండాలి


ప్రభుత్వ భూములు కబ్జాకు కాకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

కలెక్టరేట్లో 218 మంది నూతన జీపివోలకు విధులు, బాధ్యతలపై శిక్షణ, అవగాహన

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:

నూతనంగా నియమించబడ్డ జిపిఓలు భారత్‌పై గ్రామలలో జరుగుతున్న ప్రతి విషయాలపై క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుబుధవారం జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జీపివోలకు భూ భారతి చట్టంపై శిక్షణ మరియు అవగాహన విధి నిర్వహణ బాధ్యతల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



2 లో..



2 లో..

# చెత్తపై చిత్త శుద్ధి ఏది..?

శివారు ప్రాంతాలు, చెత్తకు నిలయాలు పల్లెలో లోపించిన పారిశుధ్యం

తడి, పొడి చెత్త సేకరణను మరిచిన కార్మికులు

ప్రజల్లో లోపించిన అవగాహ పర్యవేక్షణ

మరిచిన కార్యదర్శులు

కోనరావుపేట రూరల్, ప్రభాతవార్త

పల్లెల్లో పారిశుధ్యం లోపించడంతో కంపు కొడుతున్నాయి. చెత్త సేకరణ లో నిరక్ష్యంల్ల చేయడంతో ఎక్కడి చెత్త అక్కడే ఉండి పోతోంది. మురికి కాల్వల నుంచి తీసిన చెత్త, చేదారం అక్కడే వదిలి పెట్టడం తో తిరిగి మురికి కాల్వ లోనే కలుస్తున్నాయి. అదేవిధంగా చెత్త ను శివారు ప్రాంతాల్లో పారవేయడం, అనంతరం నిప్పంటించడంతో పర్యావరణ సమస్యలు తలెత్తు తున్నాయి. పంచాయతీ కార్మికులు చెత్త సేకరణలో తడి,పొడి వేరు వేరు గా తీసుకోవడం మరిచిపోయారు. ప్రజలు వాటిని వేరు చేయడం కూడా మరిచిపోయారు. పంచాయతీ

## శివకేశవులకు ప్రీతికరం కార్తీక మాసం

తలంటు స్థానాలను ఆచరించి ఆలయాలను సందర్శించి అభిషేకాలలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్తీక మాసము తెలుగు సంవత్సరంలో 8వ నెల. పౌర్ణమి రోజున కృత్తిక నక్షత్రము కావడంతో కార్తీకమాసముగా పేర్కొంటారు. చంద్రుడు కృత్తిక నక్షత్రంతో కలిసిన రోజు. హిందువులకు కార్తీక మాసం శివుడు, విష్ణువు ఇద్దరికీ పవిత్రమైనది. కార్తీక మాసానికి సమానమైన మాసమేమీ లేదు. సత్య యుగంతో సమానమైన యుగము లేదు. వేదములతో సమానమైన శాస్త్రం ఏది లేదు. గంగా నది వంటి ఇతర నది ఏదీ లేదు. ఈ అంశాలన్నీ స్కంద పురాణంలో పేర్కొన్నారు. కార్తీక మాసంలో వ్రతాలు నిర్వహిస్తారు. అయ్యప్ప దీక్షలు కూడా ఈ మాసం లో ప్రారంభమై మకర సంక్రాంతి వరకు కొనసాగుతుంది. చంద్రుడు పూర్ణుడై ఏ నక్షత్రంలో ఉంటాడో ఆ నక్షత్రం పేరు ఆ మాసానికి వస్తుంది. కృత్తిక నక్షత్రంలో చంద్రుడు పూర్ణుడై సంచరించడంతో ఈ మాసానికి కార్తీక మాసం అని పేరు వచ్చింది. శివ కేశవులకు ప్రీతికరమైన మాసం. బుధవారము ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శివాలయాలు, వైష్ణవాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. రుద్రాభిషేకాలు, లక్ష బిల్వార్చనలు, రుద్ర పూజలు నిర్వహించారు. పరమేశ్వరుడు అభిషేక ప్రియుడు కావడంతో పెద్ద ఎత్తున ఆలయాలలో అభిషేకాలు నిర్వహించగా భక్తులు కన్నుల విందుగా తిలకించారు. ఈ అభిషేకాలు అన్ని దోషాలను పోగొట్టి సకల శుభాలను కలగజేస్తుంది. శివార్చన చేస్తే గ్రహ దోషాలు ఈతి బాధలు తొలగిపోతాయి. నది స్థానం అత్యంత పల ప్రదం. ఆలయాలలో ఆకాశ దీప కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్తీక మాసం మొదలైన రోజే ఆకాశ దీపోత్సవము ప్రారంభించి కార్తీక్ మాసం ముగింపు రోజు వరకు కొనసాగిస్తారు. హరి హరాదుల అనుగ్రహాన్ని పొందేందుకు కార్తీక పురాణాన్ని రోజుకు ఒక అధ్యాయం పారాయణం చేస్తారు. సూర్యోదయానికి ముందే నది స్నానాలను ఆచరిస్తారు. ఈశ్వరుడు, దామోదరుడు ఒకేచోట కొలువై ఉండే పవిత్ర కాలం కావడంతో దశమి, ఏకాదశి, ద్వాదశి తిథులలో శ్రీమహావిష్ణువు తులసి దళాలతో ఆరాధిస్తారు. కార్తీక పౌర్ణమి రోజు ఉపవాస దీక్షలను ఆచరిస్తారు. మట్టి ప్రమిదలలో 365 ఒత్తులతో దీపాలు వెలిగించి భగవంతుడి అనుగ్రహం పొందుతారు. ద్వాదశి రోజున క్షీ రాబ్ధి ద్వాదశి పేరుతో తులసి ఉసిరి చెట్లను లక్ష్మీ నారాయణలుగా భావిస్తూ కల్యాణాన్ని జరుపుతారు. వనభోజనాలు నిర్వహిస్తారు. ఉమ్మడి జిల్లాలోని పలు దేవాలయాలలో బుధవారం కార్తీక మాస వేడుకలు ప్రారంభమయ్యాయి. దక్షిణ కాశీగా విరాజిల్లుతూ జిల్లా లోని శైవ క్షేత్రాల్లో ప్రధానమైన ఈ ఆలయ సందర్శనానికి ఈ మాసం లో పెద్ద ఎత్తున భక్తులు వస్తారు. బుధవారం గోపూజ, రుద్రాభిషేకం, కుంకుమార్చన, ఆకాశ దీపోత్సవ కార్యక్రమాలను అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈనెల 25న నాగుల చవితి వేడుకలు, నాగేంద్రుడు పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 27న స్వామివారికి ప్రత్యేక అభిషేకం గోపూజ భక్తులకు అన్నదానం నిర్వహిస్తారు. నవంబర్ 1న చిలుక ఏకాదశి వేడుకలు అఖండ భజన కార్యక్రమాలు చేస్తారు. నవంబర్ 3న అభిషేకాలు గోపూజ అన్నదానము జ్వాలాతోరణం నిర్వహిస్తారు. ఐదున ఆరుద్ర నక్షత్రం స్వామివారికి లక్ష బిల్వార్చన పూజలు చేస్తారు. వదిన అభిషేకం గోపూజ అన్నదానము కోటి దీపోత్సవ వేడుకలు చేస్తారు.

17న శ్రీ స్వయం శంభు లింగేశ్వరుడికి అభిషేకం గోపూజ అన్నదానం త్రయోదశి ప్రదోషకాలం నందీశ్వర అభిషేకం నిర్వహిస్తారు. ఈ మేరకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. నవంబర్ 20 వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. వివిధ కార్యక్రమాలు చేపట్టేలా ఏర్పాటు చేశారు. మొదటిరోజు అభిషేకాలతో పాటు ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్తీక మాసం వచ్చిందంటే భక్తులు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు అవుతారు.

## భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి


(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రతి రెవిన్యూ క్లస్టర్ కు ఒక గ్రామ పాలనాధికారి (జీపివో) ఉంటారని తెలిపారు.గ్రామ పాలనాధికారులు రికార్డుల నిర్వహణ, భూమి హక్కుల రికార్డు (ఆర్.ఓ.ఆర్), వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ మరియు మ్యూటేషన్, వారసత్వంగా వచ్చిన భూములను మ్యూటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యూటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, వివిధ రకాల రెవెన్యూ సర్వీసుల గురించి నూతన జీపివోలకు శిక్షణ మరియు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.భూ భారతి చట్టంలోని ముఖ్యమైన సెక్షన్ల గురించి జీపివోలకు వివరించారు.అదేవిధంగా జీపివోలు గ్రామ పటం, ప్రాథమిక సమాచారం, నీరు, ఇసుక, ఇతర మైనింగ్ కార్యకలాపాలపై నియంత్రణతో పాటు,కులం, నివాసం, ఆదాయం, లోకల్ ఏరియా మరియు ఇతర ధృవీకరణ పత్రాల మంజూరు కొరకు విచారణ నివేదిక లో క్రియాశీలంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.విలేజ్ మ్యాప్ ఖచ్చితంగా విధి నిర్వహణలో వెంట ఉండాలని, సెత్వార్, ఖాస్రా వంటి రికార్డులపై ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రకృతి వైపరీత్యాలు, మరియు అసాధారణ సంఘటనలు జరిగినప్పుడు స్థానికంగా ఉండాలని,ప్రాథమిక సమాచారం మండల తహసీల్దార్, మరియు ఉన్నతాధికారులకు తెలియజేయాలని తెలిపారు.శిఖం భూములు, ప్రభుత్వ భూముల ఆక్రమణ జరగకుండా నెలలో కనీసం రెండుసార్లు సందర్శించాలని తెలిపారు.గ్రామాల్లోని ఇసుక, మట్టి అక్రమ రవాణా అరికట్టాల్సిన బాధ్యత జీపివోలదేనని తెలిపారు.జిల్లాలో టిప్పర్ లతో మట్టి, ఇసుక రవాణాకు అనుమతులు లేవని,స్థానిక తహసీల్దార్ అనుమతులతో ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ట్రాక్టర్ లలో ఇసుక కానీ మట్టి కానీ రవాణా చేయవచ్చని తెలిపారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత మాట్లాడుతూరేవన్యూ వ్యవస్థ ప్రభుత్వ పాలనలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.రెవిన్యూ చట్టాలపై సమగ్రంగా అవగాహన కలిగి ఉండాలని నూతన జీపివోలకు సూచించారు.గ్రామాల్లోని ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో ముఖ్య భూమిక వహించాలని కోరారు. అలసత్వం చూపకుండా నిబద్ధత, క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని తెలిపారు.గ్రామభివృద్ధిలో గ్రామ పాలనాధికారుల బాధ్యత కీలకం కాగా ప్రలోబాలకు లొంగకుండా అర్జీదారుల అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదించాలని కోరారు.రెవిన్యూ సెక్షన్లపై పూర్తి పట్టుండాలని ఏవైనా సందేహాలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ మాట్లాడుతూగ్రామంలోని భూ సమస్యలపై క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలి.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక చేయాల్సిన బాధ్యత జీపివోలదే అని పేర్కొన్నారు.భూ భారతి చట్టం, సర్టిఫికేట్ వెరిఫికేషన్ లాంటి ముఖ్య పనులను జీపివోలు నిర్వర్తించాలని అందుకు పూర్తి అవగాహన తప్పనిసరిగా ఉండాలని కోరారు.రెవిన్యూ చట్టంలోని పలు ముఖ్య సెక్షన్ల గురించి వివరించారు.గ్రామసభల్లో నిర్వహించిన భూ భారతి సదస్సుల్లో వచ్చినటువంటి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించలన్నారు.గ్రామాల్లోని ఇసుక, మట్టి అక్రమ రవణాలను నిలువరించాల్సిన బాధ్యత జీపివోలదే అని తెలిపారు. చట్టాలను ఉపయోగించే సందర్భంలో రూల్స్ పాటించాలని,సమస్యలను పరిష్కరించే విషయం లో ఏవైనా సందేహాలుంటే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.వో హకీమ్, సంబంధిత అధికారులు, జీపివోలు, తదితరులు పాల్గొన్నారు.

## చెత్తపై చిత్త శుద్ధి ఏది..?

(మొదటి పేజీ తరువాయి..)

కార్మికులు ట్రాక్టర్ లో తీసుకొని పోయిన చెత్తను శుద్ధి చేయకుండా డంపింగ్ యార్డు సమీపంలో వేసి కుప్పలకు నిప్పు పెడుతున్నారు. ఇలా చెత్త సేకరణ లో పర్యవేక్షించాల్సిన కార్యదర్శులు పట్టించుకోవడం లేదు. కోనరావుపేట మండలం కనగర్తి గ్రామం లో ప్రభుత్వ పాఠశాల కు వెళ్లే దారి పక్కన మురికి కాలువ లో తీసిన చెత్తను తీయకుండా అక్కడే వదిలి పెట్టారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు దుర్వాసన రావడంతో ఇబ్బందులు పడుతున్నారు. తీసిన చెత్త ను డంపింగ్ యార్డుకు తరలించాలని స్థానికు లు కోరుతున్నాను. ధర్మారం గ్రామ శివారు కనగర్తి



కి వెళ్లే ప్రధాన రహదారి పక్కన చెత్త కుప్ప లు పారపోసి నిప్పు పెట్టారు. అటుగా వెళుతున్న వాహనదారులు పొగ తో ఇబ్బంది పడుతున్నారు.

### ఖాళీస్థలాల్లో చెత్త కుప్పలు

పల్లెల్లో ప్రతి ఇంటి నుంచి సేకరించిన చెత్త సేకరణ వాహనాల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించకుండా ఖాళీ స్థలాలు కనిపించిన చోటే ఇష్టానుసారంగా పారవేస్తున్నారు. చెత్త కుప్పలు ఎక్కువ కాగానే నిప్పు అంటిస్తున్నారు. సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి చెత్త శుద్ధీకరణ చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా తడి, పొడి చెత్త వేరుగా యార్డు కు తరలించి, పల్లెలో పారిశుద్ధ్యం లోపించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## కఠినమైన పాఠ్యాంశాలు నేర్పించేందుకు బుధవారం బోధన

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**

విద్యార్థులకు కఠినమైన పాఠ్యాంశాలను నేర్పించేందుకు బుధవారం బోధన కార్యక్రమం ఉపకరిస్తుందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి బుధవారం అన్ని పాఠశాలల్లో బుధవారం బోధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బోధన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పర్యవేక్షించారు. మధ్యాహ్నం భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. 9వ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించారు. ప్రతి విద్యార్థితో పాఠాన్ని చదివిస్తూ స్పష్టంగా అర్థవంతంగా చదివేందుకు మెళకువలు నేర్పారు. ప్రతి విద్యార్థి నోట్ బుక్ లో రైటింగ్ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ బుధవారం బోధనలో ఏదైనా సబ్జెక్టులోని కఠినమైన పాఠాన్ని ఎంచుకొని చదవాలన్నారు. శ్రద్ధ అంకితభావంతో నేర్చుకోవాలని సూచించారు. బుధవారం బోధన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్య ఇస్తూ కఠినమైన పాఠాల పట్ల దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులతో కలిసి భోజనం: విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్ పిల్లలకు కొన్ని సూచనలు చేశారు. కూరలు ఎక్కువగా తినాలని, ఆకుకూరలు, గుడ్లు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఏ ఆహార పదార్థాల్లో ఏ పోషకాలు ఉంటాయని విద్యార్థులను ప్రశ్నిస్తూ వారికి వివరించారు. పాఠశాలలో విద్యార్థులకు ఏవైనా అవసరాలు ఉంటే వెంటనే కల్పించాలని విద్యాధికారిని ఆదేశించారు. విద్యార్థులు చేతులు కడుక్కునే చోట నల్లాలు లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేష్, ఎంఈఓ రవీందర్ పాల్గొన్నారు.

## కాకతీయుల కళా వైభవంకు నిలువెత్తు నిదర్శనం రామప్ప

### ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ , పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా.

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ;**

వరంగల్ కాకతీయుల కళా సంపదను వీక్షంచడానికి రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు , పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు హన్మకొండ , నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ కు విచ్చేసినారు . ముందుగా వారికి ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ శ్రీ టి . మధుసూదన్ పుష్ప గుచ్ఛముతో ఆహ్వానం పలికారు . అనంతరం ములుగు జిల్లాలోని వెంకటాపూర్ . మండలం పాలంపేట గ్రామములోని రామప్ప దేవాలయాన్ని ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు , పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు సందర్శించారు . ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం పూజారులు వారిచే శ్రీ రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం గైడ్ రామప్ప చరిత్రను వివరించారు . చైర్మన్ ఇరువురు మాట్లాడుతూ చా రిత్రక, సంస్కృతి సంప్రదాయాలు అలనాటి వైభవాన్ని కళాత్మక శిల్పాలతో కళ్లకు కట్టినట్లు నిర్మించారని అన్నారు . ఈ అద్భుత కట్టడానికి యునెస్కో గౌరవం దక్కిందని ఈ సందర్భంగా తెలిపారు . రాతిపై చెక్కిన ఇక్కడి శిల్పాల్లో జీవకళ ఉట్టిపడుతోందని పేర్కొన్నారు . సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం, సాంకేతిక పరిజ్ఞానం ఇతిహాసాలు చరిత్ర ఇలా ఎన్నో అంశాలు ఇమిడి ఉన్నాయని చెప్పారు. జీవకళ ఉట్టిపడే ఇక్కడి శిల్పకళాకృతుల సౌందర్యానికి మంత్రముగ్ధులు కావాల్సిందే అని కితాబు నిచ్చారు . రాతి స్తంభాలకు సన్నని ధారం, వెంట్రుక పట్టే రంధ్రాలు ఉండటం విశేషమని అన్నారు .

# క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

**-ఆటలలో గెలుపు ఓటములు సహజం - డిఆర్ డిఎపిడి రఘువరన్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని డిఆర్డిఏ పిడి రఘువరన్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా స్థాయి క్రీడ పోటీలను ప్రారంభించిన పిడి డి ఆర్ డి ఏ రఘువరన్ ,మై భారత (మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్ గవర్న మెంట్ ఆఫ్ ఇండియా )ఆధ్వర్యంలోజగిత్యాల్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు, మైభారత్ ఆధ్వర్యంలో బుధవారం జగిత్యాల్ పట్టణంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియం మైదానంలో నిర్వహిస్తున్న డిస్టిక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ హోరా హురిగా జరుగుతున్నాయి , ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లాలోని వివిధ మండలలో చుట్టుపక్కల గ్రామాలలో నుండి క్రీడా కారులు దాదాపుగా 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు పిడి డిర్డిఎ రఘువరన్,స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాలవేసి పోటీలు ప్రారంభించారు, కార్యక్రమానికి అతిథులుగా డివైఎస్ఓ రవికుమార్ మరియు డివైఓ రాంబాబు ఎక్సైజ్ సీఐ విచ్చేసి క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు ,పోటీలో భాగంగా కబడ్డీ విభాగంలో బీర్పూర్ మరియు నక్కలపేట జట్లు ఫైనల్లోకి చేరుకున్నాయి, వాలీబాల్ సెమీస్ , ఫైనల్స్ మరియు అతలిటిక్స్ ఇతర ఈవెంట్లు రేపు యధావిధిగా కొనసాగుతాయి.క్రీడా పోటీలకు వాలీబాల్ 20 జట్లు మరియు కబడ్డీ 14 జట్లు, మరియు మహిళా విభాగంలో కబడ్డీ 8 జట్లు ,వాలీబాల్ 6 జట్లు



పాల్గొన్నాయి, ఈ కార్యక్రమంలో మై భారత్ జగిత్యాల్ యువజన వాలంటరి మారం గణేష్ మరియు ప్రోగ్రాం ఆర్గనైజర్ , రవితేజ , చందు , హరీష్, సాయి ఆదిత్య, ,మరియు ఇతరులు పాల్గొన్నారు,

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ ధరూర్ లో జరిగిన వరుస చోరీ కేసుల్లో నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు బుధవారం రోజున రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ వెల్లడించారు వివరాలు ఇలా ఉన్నాయి జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ధరూర్ గ్రామంలో 2025 అక్టోబర్ 13న తెల్లవారుజామున ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలో గల బంగారు, వెండి, నగదును దొంగిలించినారని భాదితుల ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేయగా, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల డిఎస్పి రఘు చందర్ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో స్పెషల్ గా మూడు టీమ్ లు ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టి సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను ధరూర్ గ్రామ శివారులోని జగిత్యాల బైపాస్ రోడ్డు దగ్గర కారులో వెళ్తున్న నిందితులను పట్టుకొని వారి వద్ద నుండి బంగారు ఆభరణాలు 19 వేల రూపాయల నగదు రెండు మొబైల్ ఫోన్లు



మూడు ఫేస్ మాస్కులు స్విఫ్ట్ డిజైర్ కారు రికవరీ చేయడం జరిగిందన్నారు. నిందితులు మంచిర్యాల నిజామాబాద్ ఆదిలాబాద్ నిర్మల్ జిల్లాలతో పాటు గతంలో మహారాష్ట్రలోని నాందేడ్ హింగోలి జిల్లాలలో చోరీలకు పాల్పడినట్లు వెల్లడించారు నిందితులను పట్టుకోవడంలో సహకరించిన జగిత్యాల పోలీస్ సిబ్బంది జగిత్యాల రూరల్ ఎస్ ఐ ఎన్ సధాకర్, మెట్పల్లి ఎస్ ఐ పి. కిరణ్ కుమార్, బీర్పూర్ ఎస్ ఐ రాజు, ఏ ఎస్ ఐ సత్తయ్య, కానిస్టేబుల్ యం శ్రీనివాస్,మోహన్, రమేశ్, శ్రీనివాస్, కిరణ్, విశాల్, ప్రణయ్, ఆంజనే యులు, సత్యనారాయణ, సాంకేతిక పరిజ్ఞాన నిపుణులైన మల్లేశ్, మహేశ్, రాజశేఖర్‌లను జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ అభినందించినారు.

## పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వలలోని గ్లోబల్ హైస్కూల్ విద్యార్థులు ఈ ఓపెన్ హౌస్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీసుల విధులు, రిసెప్షనిస్ట్ సేవలు, పోలీసులు వినియోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆయుధాలు, వాటి పని తీరు, డయల్ 100, షీ టీమ్స్ పని తీరు, కంప్లైట్ రిజిస్టర్ తదితర అంశాలపై ఎఎస్ఐ గౌస్, కానిస్టేబుల్స్ అవగాహన కల్పించారు.

## పేకాట ఆడుతున్న ఏడుగురి పట్టివేత

**-కేసు నమోదు -ఎస్సై ఆర్ సాయికృష్ణ**

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి పోలీస్ స్టేషన్ పరిధిలో నవాబుపేట గ్రామంలో మంగళవారం రోజున సాయంత్రం సమయంలో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. స్థానిక పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడిలో కింద పేర్కొన్న వారిని పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన వారిలోనరేందర్ సింగ్,రాణా ప్రతాప్ సింగ్, రాజేందర్,దుర్గయ్య, ఎల్లయ్య, కిష్ట రెడ్డి, ప్రవీణ్ లు ఉన్నారు.వీరు చట్టవిరుద్ధంగా పేకాట ఆడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ సందర్భంగా చట్టవిరుద్ధ కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు కొనసాగిస్తామని చిగురుమామిడి ఎస్సై ఆర్ సాయికృష్ణ తెలిపారు.

## పోలీసు కళాబృందం ప్రదర్శన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా గోదావరిఖని టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఎన్.ప్రసాద రావు ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీలోని సిర్కే బస్టాప్ వద్ద పోలీస్ కళా బృందంచే ప్రదర్శనను బుధవారం నిర్వహించారు. పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ ముందు మోనం పాటించారు. అనంతరం డప్పు చప్పులతో పాటలు పాడుతూ పోలీసు త్యాగాలను గుర్తు చేశారు. కుటుంబ కలహాలు, మద్యపానం, యువత మత్తు పదార్థాలకు బానిసవ్వడం, ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎండి.అహ్మదుల్లా, సిబ్బంది ఎం.శంకర్,ఎం.పూర్ణచందర్, ఎన్.కళ్యాణ్, శంకర్, కళాబృందం ఇన్‌చార్జి శ్రీనివాస్, భద్రయ్య, సదానందం, రాజు తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి మండలం నేరెళ్ళ గ్రామానికి చెందిన వేముల పుష్పలత (50) అనే మహిళ బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఉన్నాయి. పుష్పలత తమ వ్యవసాయ పనులు ముగించుకొని తమ బంధువైన సంతోష్ కు చెందిన ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరింది. ద్విచక్ర వాహనం నడుపుతున్న సంతోష్ మార్గమధ్యలో గేదెను తప్పించేందుకు ప్రయత్నించగా, వెనుక కూర్చున్న పుష్పలత బైక్ పై నుండి జారి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. దాంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

## అంత్యక్రియలకు వెళ్తూ అనంత లోకాలకు

కోనరావుపేట రూరల్, ప్రభాతవార్త:

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన దొబ్బల మరియమ్మ (63) అనే అంగన్వాడీ ఆయా రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలో బంధువులు చనిపోగా అంత్యక్రియలకు వెళ్తూ అక్కపల్లి బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం సమీపంలో మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పింది. ఈ ప్రమాదంలో మరియమ్మ కిందపడడంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించగా మరియమ్మ మృతిచెందింది. మృతిరాలుకు కొడుకులు ఉన్నారు.

## ధర్మపురిలో రెండిండ్లలో చోరీ

**తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేస్తున్న దుండగులు**

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి పట్టణంలో తాళం వేసి ఉన్న రెండిండ్లలో గుర్తు తెలియని దుండగలు చొరబడి చోరీకి పాల్పడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న రాథోడ్ నామ్ దేవ్ తాను ఉంటున్న అద్దె ఇంటికి తాళం వేసి శనివారం వారి స్వగ్రామానికి వెళ్ళాడు. అలాగే ధర్మపురికి చెందిన కొరిడె సత్తన్న తన భార్యతో కలిసి ఇటీవలే జర్మనీలో ఉంటున్న తమ కూతురు వద్దకు వెళ్లారు. రెండిండ్లకు తాళాలు ఉన్న సంగతి గమనించిన దుండగలు తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించారు. ఇండ్లలోని బీరువాలను పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. నాందేవ్ ఇంట్లో ఉన్న రూ. 15 వేలు నగదు, అర తులం బంగారం ఎత్తుకెళ్లినట్టు ఆయన తెలిపాడు. కొరిడె సత్తన్న ఇంట్లో తులం నర బంగారం, ఓ వెండి పాత్ర ను ఎత్తుకెళ్లినట్టు సత్తన్న కుటుంబ సభ్యులు తెలిపారు. ఎస్ఐ ఉదయ్ కుమార్, తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలాలను పరిశీలించి వివరాలను సేకరిస్తున్నారు. ఇదిలా ఉండగా ధర్మపురిలో తాళం వేసి ఉన్న ఇండ్లను దుండగలు టార్గెట్ చేస్తుండంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇండ్ల వద్ద సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఎస్ఐ సూచించారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త అనుమల్ల మల్లేశ్వర్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీమంత్రి జీవన్ రెడ్డి బుధవారం పరామర్శించారు.మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి మృతి పట్ల వివరాలు అడిగి తెలుసుకుని ఓదార్చారు. వీరి వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, నాయకులు బాపురపు నర్సయ్య,కొయ్యేడి మహిపాల్,వాసం దిలీప్,దాసరి గంగాధర్,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్,షంషీర్, మున్ను,గోపాల్, నరేష్,రాకేష్ నాయక్,ఆనందం,సాయి,కట్ల నర్సయ్య, మండ రమేష్, ఇంతియాజ్, నగేష్,తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ పైనుండి దూకి యువకుడి ఆత్మహత్య

**మామిడిపల్లిలో విషాదం**

ప్రభాతవార్త కొనరావుపేట:

కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన గుమ్మడి బాబు అనే యువకుడు తమ ఇంటి సమీపంలో ఉన్న సెల్ టవర్ పైనుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనలో బాబు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతికి భార్య, ఇద్దరి పిల్లలు ఉన్నారు..బాబు ఆత్మహత్యకు గల కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. మృతిపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. యువకుడు బాబు మృతితో అతని కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. కళ్ల ముందు జరిగిన ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు విచారణ అనంతరం తెలుస్తాయని పోలీసులు పేర్కొన్నారు.

# గోవిందారం, సూరంపేట గ్రామాల సరిహద్దుల సమస్యలకు శాశ్వత పరిష్కారం

### ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవ



**భీమారం, ప్రభాతవార్త :** వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో భీమారం మండలంలోని గోవిందారం గ్రామంలో చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న రెండు కీలక సమస్యలకు పరిష్కారం లభించింది. రెవెన్యూ భూమిని అడవి ప్రాంతానికి (ఫారెస్ట్) అప్పగించాలనే ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయడం, గోవిందారం కొడిమ్యాల మండలం సూరంపేట సరిహద్దు వివాదాన్ని అధికారులు పరిష్కరించారు. గత ప్రభుత్వ హయాంలో గోవిందారం రెవెన్యూ పరిధిలోని సుమారు 30 ఎకరాల భూమిని ఫారెస్ట్ శాఖకు అప్పగించే ప్రయత్నాలు జరిగాయని, దీనిని అడ్డుకోవాలని కోరారు. అలాగే గోవిందారం, సూరంపేట గ్రామాల మధ్య ఉన్న సరిహద్దు వివాదాన్ని పరిష్కరించి, సరిహద్దులను నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. వీడీసీ విన్నపంపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వెంటనే స్పందించి, సంబంధిత రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ లతో మాట్లాడారు. ఈ రెండు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, బుధవారం రోజున సంబంధిత అధికారులు గోవిందారం గ్రామాన్ని సందర్శించి, గ్రామ పెద్దమనుషులు, గ్రామస్తుల సమక్షంలో సమస్యలను పరిష్కరించారు. గోవిందారం గ్రామ శివారులోని పందిగుట్ట సమీపంలో ఉన్న సుమారు 30 ఎకరాల విలువైన భూమిని ఫారెస్ట్‌కు ఇవ్వకుండా, దానిని రెవెన్యూ భూమిగానే ఉంచుతామని ఆర్డీఓ గ్రామస్తులకు స్పష్టం చేశారు. దీంతో భూమిని కోల్పోతామనే భయం నుంచి గ్రామస్తులు ఊరట పొందారు. అలాగే గోవిందారం, సూరంపేట గ్రామాల అటవీ ప్రాంత సరిహద్దులను నిర్ణయించారు. అంపుడు పోచమ్మ వద్ద గ్రామ పెద్దమనుషులు, గ్రామస్తుల సమక్షంలో స్వాగత బోర్డును ఏర్పాటు చేయడం ద్వారా సరిహద్దు వివాదానికి ముగింపు పలికారు. గోవిందారం గ్రామంలో ఎన్నో ఏళ్లగా నానుతున్న రెండు ముఖ్య సమస్యలను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు వెంటనే స్పందించి పరిష్కరించినందుకుగాను గ్రామ పెద్దమనుషులు, గ్రామస్తులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మున్సిపల్లో మహిళా కార్మికురాలి సమస్యలు పరిష్కరించాలి


**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణ పురపాలక సంఘంలో ఓ మహిళకు జరిగిన సంఘటనలు వెంటనే పరిష్కరించాలని కమిషనర్ డి.రవీందర్ గౌడ్ కు విన్నవించినట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు తెలిపారు బుధవారం రోజున కోరుట్ల మున్సిపాలిటీలో కమిషనర్ తో మాట్లాడిన అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో కాంట్రాక్ట్ కార్మికులుగా దాదాపు 150 మంది లో సగము మగ పురుషులు మిగతా సగము మహిళా కార్మికులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్మికుల కనీస జీతం వెయ్యి రూపాయల నుండి పనిచేస్తున్నారని ఎన్ని ఉద్యమాలు చేసినా ప్రభుత్వాలు మారిన వారికి ఇప్పటికీ కనీస వేతనాలు పెరగటం లేదని, ప్రభుత్వ నుండి పండుగ ఆదివారం సెలవుల పని దినాలు పనిచేసుడే తప్ప సెలవులు లేవన్నారు. ఈ సమస్యలపై అనేక పోరాటాలు రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో పట్టణంలోని ఓ గూడెంకు సంబంధించిన మహిళ కార్మికురాలుపై లైంగిక వేధింపులు ఉన్నాయన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారుల సహకారంతో షీ టీం ను ఏర్పాటు చేసి పూర్తి వివరాలు ఆధారాలతో సేకరించి, ఈ తోటి కార్మికులకు సమన్యాయం చేకూర్చాలని వివరించారు. లేని యెడల రెండు రోజులు అనంతరం నిరవధిక సమ్మెకు దిగుతామని సంబంధిత అధికారులను హెచ్చరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎండి ముక్రం, ఏఐటీయూసీ జిల్లా నేతలు ఎండి ఉస్మాన్, రామిల్ల రాంబాబు, అన్నం రాధా తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు



**కోరుట్ల, ప్రభాతవార్త :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రైతులు పండించిన మొక్కజొన్న కొనుగోలు కోసం కేంద్రాలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మంజూరైన సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రైతులకు సకాలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తే మధ్య దళారులకు అమ్ముకునే దుస్థితి రాదని తాను రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిల్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు ఈనెల 8న వినతిపత్రం అందజేశానని, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ద్వారా ప్రత్యేకంగా వినతి పత్రం పంపించామన్నారు. కొనుగోలు కేంద్రాలను మంజూరు కృషి చేసిన రాష్ట్ర మంత్రులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకరించిన జగిత్యాల, మేడిపల్లి శాసనసభ్యులు డాక్టర్ ఎం. సంజయ్ కుమార్, డాక్టర్ మేడిపల్లి సత్యం, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులు తమ మొక్కజొన్న పంటను ప్రభుత్వం ప్రారంభించిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని, దళారీల కంటే రాష్ట్ర ప్రభుత్వం 2400 మద్దతు ధరతో మొక్కజొన్నలు కొనుగోలు చేస్తుందని అన్నారు.

# ఎమ్మెల్యే ను విమర్శించే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు

### మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్,మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు లను అభివృద్ధి పనుల విషయంలో విమర్శించే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదని మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి పేర్కొన్నారు.మండలంలోని జగ్గాసాగర్ కొండస్వామి ఆలయ ఆవరణలో బుధవారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..జగ్గాసాగర్ గ్రామం నుండి కొండ్రికర్ల రహదారి నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చొరవతో నిధులు మంజూరు చేయడం జరిగినది,కానీ నేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడానికి వచ్చి ప్రజలను మోసం చేయడం సబబు కాదన్నారు.అలాగే మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ లపై అనుచిత వ్యాఖ్యలు సరికాదని,అనునిత్యం ప్రజలతో మమేకమై,నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించడానికి ముందుండే నాయకులు వారు అని పేర్కొన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గతంలో ఇచ్చిన హామీలను మాత్రమే కాదు,ఇవ్వని హామీలు కూడా పనులు చేయించిన ఘనత బిఆర్ఎస్ నాయకులదని తెలిపారు.అలాగే బాండ్ పేపర్ లో రాసిచ్చిన పనులు గాక మరిన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసాం అని,విద్యాసాగర్ రావు,ఎమ్మెల్యే సంజయ్ లను విమర్శించే నైతిక హక్కు జువ్వాడి కృష్ణారావు కు,కాంగ్రెస్ పార్టీ కి లేదన్నారు.ఈసమావేశంలో బిఆర్ఎస్ నాయకులు ముదాం నర్సింలు,పుల్ల జగన్,గడ్డం రాజారెడ్డి,మెంద రమేష్,రంగు మహేష్,గోపిడి జగన్,బండ రాజేందర్,దాసరి వెంకటేష్ ,పిడుగు శ్రీనివాస్, పూదరి తిరుపతి,అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని కల్లూరు, సర్వరాజ్ పూర్ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని బుధవారం కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ కు వినతి పత్రం సమర్పించారు. కల్లూరు మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య మాట్లాడుతూ బస్సు సౌకర్యం కేవలం విద్యార్థులకు మాత్రమే నడుస్తుందని, కానీ గ్రామంలో ఉన్న మహిళ సోదరీమణుల కొరకు గత రెండు సంవత్సరాలుగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించినప్పటి నుండి, ఈ రెండు గ్రామాలకు బస్సు నడపడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రామం నుండి రాయికల్, కోరుట్ల వరకు ఉదయం నుండి సాయంత్రం వరకు నాలుగు ట్రిప్పులు నడపాలని డిపో మేనేజర్ ను కోరారు. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే సమస్యను పరిశీలించి, ట్రిప్పులను పెంచే ఏర్పాటు చేస్తానని మేనేజర్ తెలిపారు.

# శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**మెట్ పల్లి కల్లరల్, ప్రభాతవార్త:** మెట్ పల్లి నుండి శబరిమలకు పాదయాత్ర ద్వారా అయ్యప్ప స్వాములు పట్టణంలోని అయ్యప్ప దేవాలయం నుండి బుధవారం బయలుదేరి వెళ్లారు. ఇట్టి పాదయాత్ర సజావుగా, సాఫీగా కొనసాగాలని మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జట్టిలింగం అయ్యప్పను వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పోతుగంటి రాజేందర్, గంగాధర్, రాకేష్ తదితరులు ఉన్నారు.

# గంగిపల్లిలో గాలికుంటు నివారణ టీకాలు

**మానకొండూర్ , ప్రభాతవార్త:** మండలంలోని గంగిపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గ్రామంలోని 552 పశువులకు గాలికుంటు టీకాలు వేయడం జరిగిందని పశు వైద్యులు అరవింద రెడ్డి, సుస్మిత రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గాలి కుంటు వ్యాధి టీకాలను పాడు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చలగంటి సంపత్ , మాజీ ఉపసర్పంచ్ తాళ్ల పెల్లి సంపత్ గౌడ్ , సొసైటీ డైరెక్టర్ వాళ్ల అంజిత్ రావు, పంచాయితీ కార్యదర్శి కిరణ్ రెడ్డి, సిబ్బంది రఘుల్ల,విజయలక్ష్మి,సంధ్యారాణి, మమత, పోచయ్య, కనకయ్య, కిరణ్,అనిత,వెంకటయ్య, మల్లయ్య, మరియ, కొమరమ్మ , రైతులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో దర్శనాలు బంద్

- భక్తులు పెరగడంతో దర్శనాలకు అనుమతి
- కార్తీక మాసం ప్రారంభం మొదటి రోజే దర్శనాలకు నిరాకరణ
- ఆగ్రహం వ్యక్తం చేసిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని కార్తీక మాసం మొదటి రోజే ఉదయం నుంచి దర్శనాలను బంద్ చేశారు. కార్తీక మాసం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ అధికారులు మళ్లీ భక్తులను దర్శనాలకు అనుమతించారు. కేవలం శీఘ్ర దర్శనం ద్వారానే స్వామివారిని దర్శించుకునే వీలు కల్పించారు. కోడె మొక్కులు, అభిషేకాలు తదితర పూజలన్నీ భీమేశ్వర ఆలయంలో నిర్వహించారు. ఆలయంలో భక్తులకు దర్శనాలను నిలిపివేశామన్న సమాచారాన్ని మీడియాకు తెలపకపోవడంతో ప్రచారం జరగలేదు. దర్శనాలు ఉన్నాయనుకొని అధిక సంఖ్యలో భక్తులు రాజన్న ఆలయం తరలి వచ్చి తీవ్ర నిరాశకు లోనయ్యారు. కార్తీక మాసం ప్రారంభం మొదటి రోజు భక్తులను ఇబ్బందులకు గురి చేయడంతో చాలా మంది భక్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు పొంతనలేని సమాచారంతో అయోమయం నెలకంది. బంద్ వార్తలు మీడియా ఛానల్లో రావడంతో విషయం తెలుసుకున్న అధికారులు అదేమీ లేదని చెబుతున్నారు. ఆలయంలో కొన్ని షెడ్లను తీసేసే క్రమంలో దర్శనాలు నిలిపాం తప్పితే మూసివేయలేదని అంటున్నారు. పక్కా సమాచారం లేకపోవడంతో భక్తుల్లో అయోమయం నెలకొంది. ఇప్పటికైనా అధికారులు పూర్తి సమాచారాన్ని అందజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని భక్తులు కోరుతున్నారు.

## హనుమాజీపేటలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు జరుగుతున్నటువంటి ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మండలం హనుమాజీపేట గ్రామంలో బుధవారం రోజున 19 తెల్ల జాతి పశువులకు 148 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సహాయ సంచాలకులు డాక్టర్ బోనగిరి నరేష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మ్రతి సూక్ష్మ్రజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని చూడి పరీక్షల నిర్వహణకు మెగా క్యాంపు ఏర్పాటు చేస్తామని రైతులకు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వాసు పావాని పొలాస వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్లు విశాల్ నరేష్ జ్యోతి గ్రామ పంచాయతీ సెక్రెటరీ సుప్రజ గ్రామ మాజీ సర్పంచ్ బొడ్డు దామోదర్ ఆఫీస్ సబార్డినేట్స్ రాజు అనిత గంగయ్య రాములు వెంకటమ్మ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డీసీహెచ్‌వో డాక్టర్ శ్రీధర్‌ను ఘనంగా సన్మానించిన బీసీ జేఏసీనాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి డీసీహెచ్‌వో డాక్టర్ శ్రీధర్‌ను బుధవారం బీసీ జేఏసీ నేతలు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా జిల్లా ఆసుపత్రి, మాత శిశు సంరక్షణ కేంద్రాల్లో రోగులకు మెరుగైన వైద్యం అందించటంతో పాటు, అన్నిరకాల సేవలు కల్పించటంలో విశేష సేవలందిస్తున్నారని డీసీహెచ్‌వో శ్రీధర్‌ను కొనియాడారు. దీంతో పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కార్పొరేట్ ఆసుపత్రుల్లో లభించే సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రధానంగా పెద్దపల్లిలో ప్రసూతి వైద్యం, డయాలసిస్, గుండెకు సంబంధించిన అన్ని పరీక్షలు, అన్ని రకముల విభాగాలకు సంబంధించినటువంటి ఓపి సేవలు మరియు ఇన్‌పేషెంట్ సేవలు అందిస్తున్నటువంటి పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లకు మరియు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్‌ను ఘనంగా సన్మానించిన బీసీ జేఏసీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బీసీ జేఏసీ ప్రధాన నాయకులు కొండి సతీష్, తాడూరి శ్రీమాన్, ఆకుల స్వామి వివేక్ పటేల్ కోమటిపల్లి రాజేందర్ నేత, రాజగోపాల్ , యాదవ చారిటబుల్ ట్రస్ట్ మారం తిరుపతి యాదవ్, శిలారపు పర్వతాలు, రాజు చారి, మొదలగు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

జూలపల్లి,ప్రభాతవార్త:



పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం జూలపల్లి పోలీస్ వారు స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్ లో నిర్వహించే రికార్డులు, పోలీస్ స్టేషన్ లోపల పరిసరాలను చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై లక్ష్మీనారాయణతో పాటు, ఇతర పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన దాశరథి రాంబాబు

- ప్రధానోపాధ్యాయునిగా రాంబాబు సేవలు ఎనలేనివి
- మండల విద్యాధికారి హరిప్రసాద్

ముత్తారం, ప్రభాతవార్త:



ఖమ్మంపల్లి జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు దాశరథి రాంబాబు ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చేలా సేవలందించారని మండల విద్యాధికారి హరిప్రసాద్ కొనియాడారు. ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు దాశరథి రాంబాబు ఈ నెల 31న ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా బుధవారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి హరిప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఇఓతోపాటు పలు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, బంధువులు పాల్గొని ఉద్యోగ విరమణ పొందనున్న ప్రధానోపాధ్యాయుడు దాశరథి రాంబాబు ఘనంగా సన్మానించారు. దాశరథి రాంబాబు దంపతులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా, ప్రధానో పాధ్యాయునిగా పలు ప్రభుత్వ పాఠశాలల్లో రాంబాబు ఎనలేని సేవలు అందించారని, ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని అన్నారు. ఆయన వద్ద విద్య నేర్చుకున్న విద్యార్థులు అనేక రంగాల్లో ఉన్నత పదవుల్లో స్థిరపడ్డారని తెలిపారు. ఈ నెల 31న ఆయన పదవీ విరమణ పొందనున్నారని, ఆయన శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీల్, మల్లయ్య, రాజేశ్వర్ రెడ్డి, శైలజ, ప్రవీణ్, వేణుగోపాల్, నరేష్, భరతనాట్యం శిక్షకులు విష్ణు, తదితరులున్నారు.

## యావ రోడ్డు విస్తరణ చేయాలని పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

జగిత్యాల కేంద్రంలోని యావరోడ్ తక్షణమే విస్తరించాలని ప్రజా అభివృద్ధి సేవా సంఘం సభ్యులు అధ్యక్షులు సూరజ్ శివ శంకర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగ సంఘ భవనములో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సూరజ్ శివ శంకర్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని అత్యంత ప్రధానమైన జాతీయ రహదారి యావర్ రోడ్డు లో నిత్యం వేలాది వాహనాల రాకపోకలు జరుగుతుంటాయని పెరిగిన వాహనాల రాకపోకలకు అనుగుణంగా రోడ్డు విస్తీర్ణం కాక ఇరుకు రోడ్ల వలన రోజు ఒక ప్రమాదం జరుగుతుందని యావర్ రోడ్డు వెడల్పు లేకపోవడం వలన ప్రమాదాలు గురై ఇప్పటివరకు 50 మందికి పైగా మరణించడం జరిగిందని ప్రమాదానికి గురై చావు బ్రతుకుల మధ్య కొట్టుకు మిట్టాడుతున్న వ్యక్తి ని అంబులెన్స్ లో ఆసుపత్రికి తీసుకెళ్తుండగానే ఇరుకు రోడ్లతో అంబులెన్స్ ట్రాఫిక్ లో చిక్కుకుపోయి ఆ వ్యక్తి అంబులెన్స్ లోనే చనిపోవడం విచారకరమని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా వెంటనే యావర్ రోడ్డు విస్తరించాలని లేదా ఫ్లైఓవర్ బ్రిడ్జి రోడ్డు నిర్మించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎండి మీసాక్ హమద్ కంటే అంజయ్య సాంబారి కళావతి మాకు రాజలింగం గైని లచ్చన్న పిల్లి బాలకృష్ణ యజ్ఞరం వెంకటాద్రి బండారి మల్లికార్జున్ బొట్ల విజయ రతన్ జవాజి రవీందర్ చిగుర్ల మల్లయ్య తునికి అంజయ్య కనకధార ముద్దం కనకధార దిండిగాల ప్రభాకర్ కోర్ కంటి దయాకర్ పడకంటి వేణు రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

-పెద్దపల్లి నోడల్ ఆఫీసర్ కల్పన

మంథని రూరల్ ప్రభాతవార్త:



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పెద్దపల్లి నోడల్ ఆఫీసర్ కల్పన అన్నారు మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో పెద్దపల్లి నోడల్ ఆఫీసర్ అస్మతంగా తనిఖీ చేశారు ఈసందర్బంగా ఆమె మాట్లా డుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని తల్లి దండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ కోట ఉష కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## 24న యాదవులకు రాజకీయ శిక్షణా తరగతులు

అఖిల భారత యాదవ మహాసభ

ముత్తారం మండల అధ్యక్షుడు కాసు తిరుపతి యాదవ్

**ముత్తారం, ప్రభాతవార్త:** ఎన్నికల్లో పాల్గొనదలచిన యాదవ అభ్యర్థుల కోసం మానకొండూరు మండలం ఖాదర్ గూడెం గ్రామంలోని ఫామ్ అరవింద వేదికగా ఈ నెల 24న రాజకీయ శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు అఖిల భారత యాదవ మహాసభ ముత్తారం మండల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు కాసు తిరుపతి యాదవ్, చెల్కల యుగేందర్ యాదవ్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిక్షణా తరగతులు జరుగుతాయని తెలిపారు. కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన యాదవులు ఈ రాజకీయ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యాదవులు రాజకీయంగా రాణించాలనే ఉద్దేశంతోనే ఈ శిక్షణ తరగతులను చేపట్టబోతున్నట్లు తెలిపారు. రాజకీయంగా, సామాజికంగా, విద్యా పరంగా అన్ని రంగాల్లో యాదవులు ముందుండాలని పిలుపునిచ్చారు. యాదవ సమాజ అభివృద్ధికి, రాజకీయ ఎదుగుదలకు కృషి చేయాలనే సంకల్పంతో రాజకీయ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్న సౌగాని కొమురయ్య యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి అయ్యేలా చూడాలి

ఎంపీడీవో మహమ్మద్ సలీం



**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**బుధవారం ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరు కాబడిన లబ్ధిదారులతో మాట్లాడి వేగవంతంగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయించాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీవో మొహమ్మద్ సలీం ఆదేశించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్య దర్శులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి ఇందిరమ్మ లబ్ధి దారులను ప్రతిరోజు వ్యక్తిగతంగా సందర్శించి వీలైనంత త్వరగా నిర్మాణాలు పూర్తి అయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తెలిపారు. రానున్న పది రోజులలో ప్రతి గ్రామం నుంచి కనీసం రెండు ఇండ్లు ప్రారంభోత్సవాలు జరిగే విధంగా సంబంధిత గృహ యజమానులతో, నిర్మాణం చేయు మేస్త్రీలతో మాట్లాడి వేగంగా పనులు పూర్తి చేయించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంజూరు కాబడి ఇప్పటివరకు కూడా పనులు ప్రారంభించని లబ్ధిదారులకు నోటీసులు జారీ చేసి వెంటనే ప్రారంభించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా నిరుపేదలైనటువంటి లబ్ధిదారులకు ఆర్థిక సహాయం కొరకు మహిళా సమాఖ్య ద్వారా కూడా లోన్లు ఇప్పించడం జరుగుతుందని, అవసరమున్న వారికి మహిళా సమాఖ్య ద్వారా ఆర్థిక సహాయం అందే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పంచాయతీ కార్యదర్శులు ఆదేశించారు.

## అదనపు తరగతి గది నిర్మాణ పనుల పరిశీలన.

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



పట్టణంలోని 12వ వార్డు డిడి నగర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు కంప్యూటర్ తరగతి గది నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకిర్ సిద్ధికి బుధవారం పరిశీలించి తరగతి గది నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. డిడి నగర్ ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ అదనపు తరగతి గది నిర్మాణానికి ప్రభుత్వం 14 లక్షల రూపాయలను మంజూరు చేసింది. అదనపు తరగతి గది నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు,మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు షాకీర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వేణు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న రాజేష్

మల్లాపూర్ ప్రభాతవార్త



మానవత్వం చాటుకున్న మననేస్తాం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు బొడ్డు రాజేష్ మల్లాపూర్ మండలం సాతారం గ్రామానికి గత కొన్ని సంవత్సరాలక్రితం జీవనోపాధి కోసం ,సందల హనుమంతు 60సం, సాయమ్మ ఇద్దరు వలస రావడం జరిగింది. కొద్దిరోజులుగా అనారోగ్యానికి గురి అయినా హనుమంతు బుధవారం ఉదయం మరణించాడు కాగా నిరుపేద కుటుంబం కావునా వారి బంధువులు ఎవరు రాకపోవడంతో గ్రామపంచాయతీ కార్యదర్శి వినోద్ కు సమాచారం అందించగా గ్రామపంచాయతీ సిబ్బందిని పంపించారు. అనంతరం బొడ్డు రాజేష్ వారిసహకారంతో హన్మంతు మృతదేహాన్ని ఖననం చేశారు ఈ కార్యక్రమంలో కొక్కు తిరుపతి, జిన్న రాజేందర్, పోతర్ల లస్మయ్యా,ఎర్ర రాజాం, చిట్యాల బుమయ్యా, బొల్లే రాజేందర్ గ్రామప్రజలు పాల్గొన్నారు కార్యదర్శి వినోద్ ను, బొడ్డు రాజేష్ ను గ్రామప్రజలు అభినందించారు.

## ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పించాలి

మల్లాపూర్ ప్రభాతవార్త



ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం 24 సంవత్సరాల సర్వీసు పూర్తయిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెదా కల్పించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ బుధవారం అన్నారు. మల్లాపూర్ మండలంలో ఆర్.యు.పి.పి.టి సంఘ పక్షాన సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిన సందర్భంగా స్వామి యాదవ్ మాట్లాడుతూ 1/2005 అక్ట్ రద్దు చేసి భాషోపాధ్యాయులకు నియామకం తేది నుండి నోషనల్ సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని, 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెరీదా కల్పించాలని, ప్రాథమిక పాఠశాలల్లో హిందీని ప్రవేశపెట్టి తెలుగు హిందీ పండితులను నియమించాలని కోరారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని, పెండింగ్ డిఎ, బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, పిఆర్సి ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షులు కటుకం నరేందర్, సంద రాజేందర్, సత్యనారాయణ, సొప్పరి శ్రీనివాస్,సిరిమల్ల మల్లికార్జున్, చింతల రాజశేఖర్, సుంచుల నర్సయ్య , హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మెట్పల్లిలో మైనార్టీ శాఖ ప్రత్యేక అధికారులు పర్యటన

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



మెట్పల్లి పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాల, శాధిఖానా, మరియు రెండు ఖబ్రస్థాన్ ల అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించేందుకు మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు సూచనల మేరకు బుధవారం జగిత్యాల జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ ఆర్ ఎస్ చిత్రు జూనియర్ అసిస్టెంట్ ఏ. మురళి మెట్పల్లి పట్టణంలో పర్యటించారు. అధికారులు ఉర్దూ మీడియం పాఠశాల భవనం లో మౌలిక సదుపాయాల లోపాలు, శాధిఖానా మరియు ఖబ్రస్థానాల నిర్మాణ అవసరాలను పరిశీలించారు. పాత భవనాలు పెచ్చులు ఊడటం వలన కొత్త పాఠశాల భవన నిర్మాణం చేపట్టి విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు తక్షణం అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లింగం, ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు అఖ్తర్ జాని, తమీజ్, రజాక్, నదీం, సదా, వకీల్, హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ జనరనల్ సెక్రటరీ తుమ్మనపెల్లి రాంప్రసాద్, మెట్పల్లి టౌన్ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోకీం,అదేపు వెంకట రమణ, ఉర్దూ మీడియం హెడ్ మాస్టర్ దువ్వాడి ప్రవీణ్, కాంట్రాక్టర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థికి సన్మానం



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** జాతీయ స్థాయి ఉష్ బాక్సింగ్ అండర్19 కేటగిరిలో ఎంపికైన పట్టణానికి చెందిన బైరి రోహిత్ కు బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ ఒజ్జెల బుచ్చిరెడ్డి ఆధ్వర్యం లో పట్టణం లో బుధవారం సన్మానించారు. వచ్చే నెల జరగబోయే నేషనల్ లెవెల్ కాంపిటీషన్ కు రోహిత్ సెలెక్ట్ అవ్వడం అభినంద నీయమని, జాతీయ స్థాయి పోటీలలో మంచి ప్రతిభ చూపాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఒజ్జెల బుచ్చిరెడ్డి పేర్కొన్నారు.అనంతరం కాలనీ వాసులతో కలిసి చిరు సన్మానం చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఒజ్జల శ్రీనివాస్,పుప్పాల రాజన్న, వేణుగోపాల్, శివ చరణ్ తేజ,విశ్వ,అరుణ్,రవి, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## వర్షకొండలో కొమురం భీం జయంతి వేడుకలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని వర్షకొండ గ్రామంలో నాయక పోడు కుల సంఘం ఆధ్వర్యంలో కొమురం భీమ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షుడు పొనకంటి వెంకట్ పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడారు. కొమురం భీం ఆశయాలను కొనసాగించాలని సూచించారు. ఆయనతోపాటు నాయక పోడు కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రహదారులకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలి

ఎంపీడీవో మహమ్మద్ సలీం



**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని గ్రామాలకు ఉన్నటువంటి ప్రధాన రహదారులకు వెళ్లే మూల మలుపుల వద్ద, ఇరువైపులా గల పిచ్చి మొక్కలను తొలగించాలని ఇబ్రహీంపట్నం ఎంపీడీవో మహమ్మద్ సలీం పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఎంపీడీవో గ్రామాలను సందర్శించిన గ్రామంలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రధాన రహదారులకు ఇరువైపులా రోడ్డు వరకు పిచ్చి మొక్కలు పెరగడంతో వాహనదారులకు రోడ్డు చాలా ఇరుకుగా కాబడి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున వెంటనే అన్ని గ్రామాలలో పిచ్చి మొక్కలు తొలగించాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగిస్తున్న పనులను పరిశీలించి లోపలి వరకు కూడా ఎలాంటి పిచ్చి మొక్కలు లేకుండా జాగ్రత్తగా తొలగించాలని మొక్కలు తొలగించే సమయంలో కూలీలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అర్షద్ , ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు వంశీ పాల్గొన్నారు.

## విద్యార్థులు అవగాహన కలిగి వుండాలి ఎస్సై అనిల్

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** విద్యార్థులు అన్నిటి విషయాల పైన అవగాహన పెంచుకోవాలని ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ అన్నారు. పోలీస్ అమరవీరుల మహోత్సవాల్లో భాగంగా బుధవారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో మోడల్ స్కూల్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం పై ఎస్సై అనిల్ పోలీస్ స్టేషన్లో నిర్వహించే విధుల పట్ల, పోలీస్ స్టేషన్ రికార్డులు, చట్టాలపై తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చదువుతోపాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పోలీసు సిబ్బంది ఉన్నారు.



# ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:**

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా విద్యాధికారి వినోద్ ఆకస్మిక తనిఖీ చేశారు.పాఠశాలలోని పదవ తరగతిలో జరిగే పాఠ్య బోధనను పరిశీలించి విద్యార్థులకు సలహాలు, సూచనలు చేశారు.మధ్యాహ్న భోజనశాలను, భోజన తీరును పరిశీలించి,విద్యార్థులతో మాట్లాడి భోజన విషయాలు తెలుసుకున్నారు.అనంతరం ఎఫ్.ఆర్.ఎస్ లో నమోదైన ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజర్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల టీచింగ్ డైరీ,వార్షిక ప్రణాళిక,పాఠ్య ప్రణాళిక,పీరియడ్ ప్రణాళిక, సిలబస్ రిజిస్టర్లను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భూక్య రాజు, పాఠశాల ఇంన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రావు,ఉపాధ్యాయులు రమేష్,



లక్ష్మారెడ్డి,రవీందర్ రెడ్డి,సాయిప్రణీత్,శైలజ,శిరీష,నీరజ పాల్గొన్నారు..

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**తంగళ్ళపల్లి ప్రభాతవార్త:**



తంగళ్ళపల్లి మండలం రామచంద్రపూర్,అంకిరెడ్డి పల్లె,వేణుగోపాల్ పూర్ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నవర్ధన్ కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుగుల స్వరూప తిరుపతిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప మాట్లాడుతూ రైతులు దళారులకు దాన్యాన్ని విక్రయించవద్దని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరను రైతులు వినియోగిం చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాసరెడ్డి,పొన్నాల పరుశురాం, రైతులు,కాంగ్రెస్ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:**



పోలీసు అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.ఇందులో తంగళ్ళపల్లి పాఠశాల విద్యార్థులు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డు లు,విధి నిర్వహణలో పాటించాల్సిన నియమాలు,వెపన్స్ ఉపయోగించే విధానంను పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఉపేందర్ చారి,పోలీస్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

**చందుర్తి అక్టోబర్ 21 ప్రభాతవార్త:**



చందుర్తి మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు నిధుల మంజూరు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మాజీ ఎంపీపీలు చిలుక పెంటయ్య, తిప్పని శ్రీనివాస్ లు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో రైతుల శ్రేయస్సు కోసం దాన్యం ఆరబెట్టడానికి 20 ఎకరాల స్థలాన్ని కేటాయిం చాలని, మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్, మినీ క్రికెట్ స్టేడియం, మోత్కరావుపేట రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల శ్రీను,నేరెళ్ల దేవయ్య, శిరిడి మల్లేశం, దేవయ్య, బత్తుల వసంతరావు, లక్కర్సు రాజేశం, మర్రి చిన్న రాములు, తిరుపతి, మర్రి రెడ్డి,బత్తుల వంశీ,బత్తుల శ్రవణ్ ఉన్నారు.

## పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్

**చందుర్తి అక్టోబర్ 21 ప్రభాతవార్త:**



పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాలలో భాగంగా చందుర్తి పోలీస్ స్టేషన్ లో బుధవారం సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు... మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఆవరణను చూపిస్తూ పోలీసుల విధులు,సిబ్బంది పనితీరు, కేసుల నమోదు తదితర విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంతోమంది పోలీసుల ప్రాణ త్యాగాల వల్లే ఈరోజు మనం ఎంతో ప్రశాంత జీవనం గడుపుతున్నామన్నారు. సమాజంలో పోలీసుల పాత్ర వెలకట్టలేనిదని శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని కోరారు.విద్యార్థులు కష్టపడి చదువుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు 2025 అక్టోబర్ 24 న జగిత్యాల జిల్లా ఉపాది కల్పన కార్యాలయం లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. శ్రీ లలిత కిడ్నీ కేర్ సూపర్ స్పెకలిటీ హాస్పిటల్ జగిత్యాలలో థియేటర్ అసిస్టెంట్ మా కామక్య హాస్పిటల్ జగిత్యాల నందు థియేటర్ అసిస్టెంట్ వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ కరీంనగర్ లోగల సేల్స్ ఎక్స్క్యూటివ్స్ కస్టమర్ కేర్ ఎక్స్క్యూటివ్స్ అడ్వైసర్స్ టెక్నిషియన్స్ డ్రైవర్స్/ఎవల్యూటర్స్ కాళీలకోసం ఈ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు వీటి కోసం కనీసం డిగ్రీ ఉత్తీర్ణత వయస్సు 2035, థియేటర్ అసిస్టెంట్ లో ఒక సంవత్సరం పని అనుభవం కలిగి ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు ఎంపిక కాబడిన అభ్యర్థులు జగిత్యాల కరీంనగర్ లో పనిచేయవలసి ఉంటుందని, వేతనము నెలకు 1100025000 ఇవ్వబడుతుందని అర్హత, ఆసక్తి గల నిరుద్యోగ యువతి, యువకులు 2025 అక్టోబర్ 24 రోజున ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే జాబ్ మేళాకు సంబందిత ధృవ పత్రాలతో హాజరయి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జిల్లా ఉపాధికల్పన అధికారి, బి సత్యమ్మ తెలియజేశారు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం జగిత్యాల, జిల్లా కలెక్టర్ భవన సముదాయం రూమ్ నెంబర్ 218 రెండవ అంతస్తు నందు ఇంటర్వ్యూ నిర్వహించనున్నారు.

# సిరిసిల్ల వార్త



## సమావేశం బహిష్కరించిన క్షేత్ర సహాయకులు

**ఇల్లంతకుంట,ప్రభాతవార్త**



స్థానిక మండల పరిషత్ కార్యాలయములో మండల అభివృద్ధి అధికారి అధ్యక్షతన జరిగిన సమావేశాన్ని బహిష్కరించామని క్షేత్ర సహాయకుల అధ్యక్షుడు చంద్ర శేఖర్ పేర్కొన్నారు.మండల అభివృద్ధి అధికారికి వినతిపత్రం అందించారు.క్షేత్ర సహాయకుల మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్ మాట్లాడుతూ గత మూడు నెలల నుండి గౌరవ వేతనాలు రాక నానా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.పండగ పూట పస్తులండటం బాధాకరం అన్నారు.కుటుంబాన్ని పోషించలేక అప్పులు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.సమస్య పరిష్కారం దిశగా చూడాలని అధికారిని వినతిలో కోరారు.ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనాలు వెంటనే చెల్లించి కుటుంబాలను ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ధమ్మని లక్ష్మణ్,మంద రాజు, వేణు,విజయలక్ష్మి ్మ,రమ, జయశ్రీ,రజిత, మోహన్, అరుణ్,తిరుపతి,కనకయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రభుత్వ మద్దతు ధరను పొందాలి

**ఇల్లంతకుంట,ప్రభాతవార్త:**



ఆరుగాలం కష్టపడి పండిస్తున్న వరి ధాన్యానికి రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. మండల కేంద్రముతో పాటు రేపాక,సోమారంపేట, వెంకట్రావు పల్లె,వెల్జీపూర్ తదితర గ్రామాల్లో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.నాణ్యమైన ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు.తడిసిన ధాన్యం కొనుగోలు చేసేలా నిర్వాహకులకు చెప్పడం జరుగుతుందన్నారు.దళారులకు ధాన్యం అమ్మి నష్టపోకూడదని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి,ఏ ఎం సి చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రసాద్,ఏ పి ఎం లతా మంగేశ్వరి,మాజీ ఎంపిపి రమణా రెడ్డి,వెలిశాల జ్యోతి, పసుల వెంకన్న,ఆనందరెడ్డి,ఆకుల సత్యం,జమాల్, రాజేశం,రాజు,మల్లేశం,నరేందర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**జగిత్యాల బ్యూరో-ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం లోని చెగ్యం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురిని సిసి ఎస్ పోలీసులతో పాటు స్థానిక ఎస్ ఐ ఉమాసాగర్ తన సిబ్బంది తో అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో స్థానిక ఎస్సై ఉమాసాగర్ సిబ్బందితో కలిసి బుధవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో దాడులు నిర్వహించారు. దాడిలో పేకాట ఆడుతున్న 5 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.58 వేల నగదుతో పాటు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఉమాసాగర్ అన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

-పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
-అధికారుల ప్రతిరోజు పరిశీలించాలి
-ఎమ్మెల్యే సంజయ్ కుమార్




జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ 35 వ వార్డులో బుధవారం 45 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ .అంతకముందు శంకర్ మఠం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్యే.ఎమ్మెల్యే మాట్లాడుతూజగిత్యాల పట్టణం అభివృద్ధి కి కృషి చేస్తానని 35 వార్డులో వర్షాకాలం లో డ్రైనేజీ అతిపెద్ద సమస్య అని దానిని పరిష్కరించడం జరిగింది అన్నారు..ప్రభుత్వం తో కలిసి పనిచేసి జగిత్యాల ను అభివృద్ధి చేసి జగిత్యాల ప్రజల రుణం తీర్చుకుంట మని పేర్కొన్నారుఅర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్ల డబల్ బెడ్ రూం ఇండ్ల ను మంజూరు చేయడం జరుగుతుందన్నారుపార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తా చేస్తానని పేర్కొన్నారుఐటిఐ ను అడ్వాన్స్డ్ టెక్నికల్ సెంటర్ గా మార్చి విద్యార్థులకు ఉపాధి అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు 4.5 కోట్ల తో బీట్ బజార్ మార్కెట్ నిర్మాణం దాదాపు పూర్తి అయింది అన్నారుపట్టణంలో పచ్చదనం పరిశుభ్రత లో ప్రజల భాగస్వామ్యం ఉండాలి అన్నారు.రాష్ట్రంలోనే అత్యధిక నిధులు జగిత్యాల కు మంజూరు అయ్యాయి. అన్నారుఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన నాయకులు అడువల లక్ష్మణ్ గోలి శ్రీనివాస్ జయశ్రీ బొలుసాని శ్రీనివాస్ టివి సత్యంసిరిసిల్ల శ్రీనివాస్ టివి సూర్యం డి ఈ లు వరుణ్ ఏ ఈ అనిల్ టీపీఎస్ శ్రీకర్ మున్సిపల్ అధికారులు మాజీ కౌన్సిలర్ లు పట్టణ వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

# వాహన భద్రతలో సరికొత్త ఆవిష్కరణ డాడిస్ రోడ్ యాప్

## డాడిస్ రోడ్ స్టిక్కర్ ఆవిష్కరించిన బీర్పూర్ మండల ఎస్.ఐ రాజు



బీర్ పూర్ ప్రభాత వార్త:
జగిత్యాల జిల్లా లో నూతనంగా ప్రారంభించిన డాడిస్ రోడ్ వెహికల్ సేఫ్టీ క్యూ ఆర్ డెక్కల్ స్టిక్కర్ను బీర్ పూర్ మండల పోలీస్ స్టేషన్ లో ఎస్.ఐ రాజు చేతులమీదుగా ఆవిష్కరించారు. డాడీస్ రోడ్ సేల్స్ మేనేజర్లు ఆడెపు వెంకటేష్,కందుకూరి స్వామి లు డాడిస్ రోడు వెహికల్ సేఫ్టీ క్యూఆర్ డెక్కల్ స్టిక్కర్ గురించి వివరిస్తూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి ప్రమాదలు జరిగిన అత్యవసర సమయంలో వెహికల్ సేఫ్టీ క్యూ ఆర్ డెక్కల్ స్టిక్కర్ రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు. వాహనాలకు "డాడీస్ రోడ్ యాప్" క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వేసుకోవడం వల్ల 8 రకాల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.ప్రమాద సందేశం,రక్త నిధి, పార్కింగ్ సమస్య, పత్రములు భద్రపరచుట, రిమైండర్లు, లాక్ హెచ్చరిక, టోయింగ్ హెచ్చరిక లాంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడటమే "డాడీస్ రోడ్ యాప్" ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ప్రాణాపాయ స్థితి నుంచి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ ఎంతో ఉపయోగపడుతుందని ఈ యాప్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోని క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వెహికల్ పై అంటించుకోవడం ద్వారా ప్రమాదం జరిగిన వెంటనే చుట్టుప్రక్కల వారు మన బంధువులకు సమాచారం తెలియజేయడానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ యాప్ ద్వారా బ్లడ్ అవసరమైన వైద్య సేవలు ,వాహనాల రాంగ్ పార్కింగ్ చేసిన అలర్ట్ మెసేజ్ వస్తుందన్నారు.వివరాలు తెలుసుకున్న బీర్ పూర్ మండల ఎస్.ఐ మాట్లాడుతూ డాడిస్ రోడ్ యాప్ ఒక అద్భుతమని ఆవిష్కరణ అని గోల్డెన్ అవర్స్ లో అత్యవసర సమయాలలో వాహన దారులకు రక్షణ కవచంల ఉపయోగపడి ప్రాణాలు కాపాడుకోవడానికి సహాయకరిగా ఉంటుందని, పార్కింగ్ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా యప్ ఉపయోగపడుతుందని, డాక్యుమెంటేషన్ స్టోరేజ్, బ్లడ్ బ్యాంకు సేవలు చాలా అద్భుతం అని ఇటువంటి యాప్ తయారు చేసిన యాజమా న్యానికి మరియు జగిత్యాల జిల్లా డాడీస్ రోడ్ సేల్స్ మేనేజర్లు ఆడెపు వెంకటేష్,కందుకూరి స్వామి లకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ లకు అభినందనలు తెలిపారు. అనుకోని ప్రమాదాల భారి నుండి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ ఆప్ ను డాడిస్ రోడ్ వెహికల్ సేఫ్టీ క్యూ ఆర్ డెక్కల్ స్టిక్కర్ ను మండలం లో అన్ని రకాల వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాడీస్ రోడ్ ఎగ్జిక్యూటివ్స్ సామల వెంకటేష్, పాసుల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

---

# విద్యార్థులు చదువుతో పాటు అన్ని కళల్లో ప్రతిభను కనబరచాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త
సమగ్ర శిక్ష పాపులేషన్ ఎడ్యుకేషన్ లో భాగంగా జగిత్యాల విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి జానపద నృత్య పోటీలు బుధవారం టీచర్స్ భవన్ లో నిర్వహించినారు. జిల్లా వివిధ పాఠశాలల నుండి వచ్చిన నృత్య బృందాలు వారి నృత్యాలను ప్రదర్శించడం జరిగింది.ఇందులో మొదటి స్థానంలో గుట్రాజ్ పల్లి ,రెండవ స్థానంలో గొల్లపల్లి,మూడవ స్థానంలో సుద్దపల్లి పాఠశాలలు ఎంపిక చేయడమైనది.మొదటి స్థానంలో వచ్చిన గుట్రాజ్ పల్లి విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో జరిగే జానపద నృత్య పోటీలకు ఎంపిక అయినారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె.రాము మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని కళల్లో కూడా వారి ప్రతిభను కనబరిచేలా కావాల్సిన నైపుణ్యలను పెంపొందించుకోవాలని రాష్ట్ర స్థాయిలో కూడా వారి ప్రతిభను చాటాలని తెలుపుతూ ఎంపికైన విద్యార్థులను అభినం దిస్తూ ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ రాజేష్ పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్, అక్కినపెల్లి సతీష్,ప్రముఖ జానపద కళాకారులు గడ్డం రమేష్, బోగ అశోక్ లు వ్యవహరించారు.

---

# బీమా పథకంతో కుటుంబానికి ఉపశమనం



కొడిమ్యాల, ప్రభాతవార్త:
స్వయం సహాయ సంఘాల ద్వారా అమలు చేస్తున్న లోన్ సురక్ష పథకం ఎంతోమందికి ఆర్థిక భద్రత కల్పిస్తుంది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని స్ఫూర్తి స్వయం సహాయ సంఘం సభ్యురాలు చేని శారద మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకులో 2 లక్షల రూపాయల స్వయం సహాయ రుణం తీసుకొని బ్యాంక్ ప్రణాళిక ప్రకారం రుణాన్ని చెల్లిస్తూ ఇటీవల మరణించగా మరణానంతరం తెలంగాణ ప్రభుత్వం తరఫున బ్యాంకు ద్వారా తీసుకున్న మొత్తం రుణం లోన్ సురక్ష పథకం వర్తించి మాఫీ కావడంతో అట్టి చెల్లించిన మొత్తం రుణాన్ని నామినిగా ఉన్న సభ్యురాలి భర్త ధర్మపురికి యూనియన్ బ్యాంక్ మేనేజర్ సంజీవ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ లోన్ సురక్ష పథకం ద్వారా రుణం మాఫీ అయినట్లు తెలిపారు. అదేవిధంగా స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించి లబ్ది పొందాలని, ఫైనాన్సులలో రుణాలు తీసుకోవద్దని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఏపిఎం మల్లేశం, ఆర్డీవో గజానన్, ఫీల్డ్ ఆఫీసర్ వంశీ, అసిస్టెంట్ మేనేజర్ సంజయ్, బ్యాంక్ సిబ్బంది, బ్యాంక్ గోల్డ్ అప్రైజర్ ముమ్మడి స్వామి, సంఘాలకు సంబంధించిన కమ్యూనిటీ కోఆర్డినేటర్ స్వరూప, వివోప జమున, లబ్ధిదారులు ఉన్నారు.

---

జగిత్యాల వార్త

# జాతీయ స్థాయి కబడ్డీకి వేముల తన్వి ఎంపిక

## విద్యార్థినికి ఘన సన్మానం



రాయికల్ ప్రభాతవార్త:
ఈ నెల 16న సంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 బాలికల కబడ్డీ పోటీల్లో జగిత్యాల జిల్లా, రాయికల్ మండలం, ఇటిక్యాల మోడల్ స్కూల్ విద్యార్థిని వేముల తన్వి అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఆమె జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనుందనీ ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు వి. కిషోర్ కుమార్ తెలిపారు. విద్యార్థిని వేముల తన్వి ని, వ్యాయామ ఉపాధ్యాయుని, ప్రిన్సిపాల్ కొల్లూరి సంతోష్ కుమార్ ని గ్రామ పెద్దలు,ఉపాధ్యాయుల బృందం అభినందించి సన్మానం చేశారు.వేముల తన్వి విజయంతో పాఠశాల యాజమాన్యం, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:
జగిత్యాల మండలం రూరల్ చల్గల్ వ్యవసాయ మార్కెట్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జగిత్యాల వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలలోనే వరి ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, డి ఈ మార్కెటింగ్ ప్రకాశ్,డి ఈ సివిల్ సప్లై జితేందర్,ఎమ్మార్వో వరదన్,ఏఎంసీ సెక్రటరీ శ్రీనివాస్ రావు, పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ లు దామోదర్ రావు,నక్కల రవీందర్ రెడ్డి మాజీ జెడ్పీటీసీలు పెండెం రాములు,ముస్కు ఎల్లా రెడ్డి,మహేష్ నాయకులు గడ్డం నారాయణ రెడ్డి, పాక్స్ చైర్మన్ సందీప్ రావు,బాల ముకుందం, సుధాకర్ రావు, చిక్కుల భూమయ్యా మాజీ సర్పంచ్ లు ఎంపిటిసి లు రైతులు,గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులు తప్పనిసరిగా కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలి

రైతులకు మండల వ్యవసాయ శాఖ సూచన

కొడిమ్యాల, ప్రభాతవార్త:
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలోని రైతు వేదికలో బుధవారం రోజున మండల వ్యవసాయ అధికారిని పి. జ్యోతి ఆధ్వర్యంలో రైతుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పత్తి పంటను సిసిఐ ద్వారా మార్కెట్లో విక్రయించాలనుకునే రైతులు ముందుగా కేపిఏఎస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ లేకుండా మార్కెట్కు నేరుగా వెళ్లరాదని, కేటాయించిన తేదీ రోజున మాత్రమే పత్తి తీసుకెళ్లాలని సూచించారు. రైతుల మొబైల్ నంబర్లు యాప్‌లో సరిపోలాలని నెంబర్లు సరిగా లేని వారు సంబంధిత ఏఈఓ ద్వారా మార్పుకోవచ్చని తెలియజేశారు. అలాగే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలు, వరి కోసిన తర్వాత వరి కొయ్యలను తగలబెట్టడం వలన కలిగే పర్యావరణ నష్టాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏఈఓ రాజేష్ రైతులకు కిసాన్ కపాస్ యాప్ వినియోగ విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీలత, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ శంకరన్ జయంతి వేడుకలు

*శంకరపట్నం, ప్రభాతవార్త:*

గురుకులాల వ్యవస్థాపకులు ఎస్.ఆర్. శంకరన్ జయంతి దినోత్సవం సందర్భంగా బుధవారం మొలంగూర్ గ్రామంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాతంగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వేరోస్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాతంగి మారుతి హాజరై స్వేరో జెండాను ఆవిష్కరించి మాట్లాడారుఎస్.ఆర్. శంకరన్ గురుకులాల పాఠశాలల వ్యవస్థాపకుడని సామాజిక న్యాయం, సమానత్వం, బహుజన అభ్యున్నతి కోసం జీవితమంతా అంకితం చేసిన మహనీయుడనీ కొనియాడారు. దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన సేవా మూర్తిఅధికారంలో ఉన్నప్పటికీ ఆయన మనసు ఎప్పుడూ బాబాసాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాల ఆశయ సాధన దిశలోనే ఉండేదని అలాంటి మహనుభావుడు ప్రారంభించిన ఆ గురుకుల వ్యవస్థలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరో అనే సిద్ధాంతాన్ని 2012 లో తీసుకురావడం జరిగింది. ఎస్.ఆర్. శంకరన్ జయంతి అక్టోబర్ 22 న కనుక స్వేరోస్ ఆవిర్భావ దినోత్సవం కూడా అదే రోజు జరుపుకుంటున్నాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాసరపు శివ సాయి, గోపికృష్ణ , శివ సాయి, ప్రభాస్, శ్రీకాంత్, ఒదెలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థి

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

క్రీడల ద్వారా విద్యార్థులకు చాలా మేలు జరగడమే కాకుండా వారికి వివిధ పోటీ పరీక్షలలో విజయం సాధించడం చాలా సులువుగా ఉంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని వావిలాలపల్లి అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థి ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే అన్ని రంగాలలో ముఖ్యంగా క్రీడారంగంలో నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పించి క్రీడలలో నైపుణ్యం సాధించే విధంగా చేయూతనివ్వాలని కోరారు. ఈ క్రమంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించినటువంటి ఎస్జీఎఫ్ అండర్ 14 జిల్లా స్థాయి చెస్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి అక్కినపల్లి విస్తృత్ రామ్, 8వ తరగతి అత్యుత్తమ ప్రతిభ కనబరచడమే కాకుండా త్వరలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తాడని తెలిపారు. విజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి రాష్ట్రస్థాయిలోనూ విజయదుంకా మ్రోగించి జాతీయస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని ముందస్తుగా శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,వ్యాయామ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## సంగీత పోటీలలో సత్తాచాటిన పారమిత విద్యార్థులు

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

ఇటీవల డ్రీమర్స్ డ్రీమ్, లక్నో వారి ఆధ్వర్యంలో జరిగిన జాతీయస్థాయి సంగీత పోటీలలో నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అవార్డులు పొందారని పాఠశాల డైరెక్టర్ హనుమంత రావు ఒక ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు.




ఈ పోటీల్లో వాయిద్య సంగీత విభాగంలో 7వ తరగతికి చెందిన కిట్ల.చరణ్ జాతీయస్థాయిలో 7వ స్థానం , 6వ తరగతికి చెందిన ఎ.వి.కె. కార్తీక్ 24వ స్థానం, గాత్ర సంగీత విభాగంలో 8వ తరగతికి చెందిన సోనాక్షి సురేష్ 17 వ స్థానం పొంది బహుమతులు, సర్టిఫికెట్స్ అందుకున్నట్లు తెలిపారు. జాతీయస్థాయిలో బహుమతులు పొందిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు ప్రత్యేకంగా అభినందించారు.

## వారోత్సవాలలో భాగంగా వ్యాసరచన పోటీలు.

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో బుధవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కమిషనరేట్లోని పోలీస్ అధికారులు, సిబ్బందికి రెండు కేటగిరీలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అస్త్ర కన్వెన్షన్ హాలు నందు జరిగిన ఈ పోటీలలో పోలీస్ కానిస్టేబుల్ నుండి ఏఎస్సై వరకు గల సిబ్బందికి "పనిప్రదేశంలో లింగ వివక్ష" అనే అంశంపై, ఎస్సై , ఆపై స్థాయి అధికారులకు "నేర స్థాయిలో పోలీసింగ్ బలోపేతం చేయడం" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కమిషనరేట్కు చెందిన అన్ని పోలీసు స్టేషన్లు , విభాగాల నుండి మొత్తం 117 మంది పోలీసులు ఈ పోటీలో పాల్గొన్నారు.



## యాదవులు రాజకీయ శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోండి

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

ఉమ్మడి జిల్లాలోని స్థానిక సంస్థల్లో పోటీ చేయాలనుకునే యాదవ కులస్తులకు మానకొండూరు మండలం ఖాదర్ గూడెం లోని ఫామ్ అరవింద ఫామ్ హౌస్ లో రాజకీయ శిక్షణ శిబిరాన్ని అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి జిల్లా కన్వీనర్ సొగాని కొమురయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు యాదవ సంఘం నాయకులు తెలిపారు. మండలంలోని రామకృష్ణ కాలనీలో యాదవ సంఘం భవనంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈనెల 24న శుక్రవారం ఉదయం 10 గంటలకు తరగతులు ప్రారంభం అవుతాయని ఆశావహ అభ్యర్థులు పాల్గొని ఎన్నికల్లో గెలిచేందుకు సమయత్తం కావాలన్నారు. రాజకీయ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యాదవ సంఘం మండల అధ్యక్షుడు ఆవుల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంద వేణి ప్రసాద్ యాదవ్, బాబుర్ కుమార్, జంగా శ్రీనివాస్, తమనబోయిన నరసయ్య, పోలం అంజయ్య, ఆవుల అంజయ్య, హనుమంతు, వేల్పుల ఒదెలు, వేల్పుల భూపతి, గోపాల్, పోలం మల్లేష్, పోలం రాజయ్య, ఆవుల రమేష్, మారం సంపత్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.




# కరీంనగర్ వార్త

## అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా 25 న సైకిల్ ర్యాలీపోస్టర్, రూట్ మ్యాప్‌లను ఆవిష్కరించిన సీపీ గౌష్ ఆలం

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 25 న సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నట్లు సిపి గౌస్ ఆలం తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే ఈ సైకిల్ ర్యాలీకి సంబంధించిన పోస్టర్,




రూట్ మ్యాప్‌లను సిపి గౌష్ ఆలం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. శనివారం ఉదయం ఈ సైకిల్ ర్యాలీ పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమవుతుందని పరేడ్ గ్రౌండ్ నుండి బస్ స్టేషన్, ప్రతిమ మల్టీప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా, మంకమ్మతోటలోని పొన్నం కాంప్లెక్స్, కెమిస్ట్ భవన్ మీదుగా సాగి, ఎలక్ట్రిసిటీ కార్యాలయం వద్ద యూ టర్న్ తీసుకుంటుంది. అనంతరం కోర్ట్ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, నాఖా చౌరస్తా, బోట్ చౌరస్తా, కమాన్ చౌరస్తా,మీదుగా తిరిగి బస్టాండ్ సర్కిల్, ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా ప్రయాణించి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వద్ద ముగుస్తుందని ఆయన వివరించారు. ఈ సైక్లింగ్ ర్యాలీ నగరంలో దాదాపు 20 కిలోమీటర్ల మేర జరగనుందని సీపీ పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఈ పోటీలలో , కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని పోలీస్ కమీషనర్ కోరారు.

## యాదవ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చెయ్యాలి

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

చిగురుమామిడి మండల కేంద్రంలో అఖిలభారత యాదవ మహాసభ పత్రిక సమావేశం చిగురుమామిడి మండల కేంద్రంలో బుధవారం రోజున జరిగింది. ఈనెల 24న ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అరవింద్ ఫామ్ హౌస్ ఖాదర్ గూడెం వద్ద రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా చిగురుమామిడి లో పత్రికా సమావేశంలో జిల్లా అధ్యక్షులు నాగారపు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి రాబోయే స్థానిక సంస్థలలో వార్డు నెంబర్ నుండి సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటీసి ఎన్నికల్లో యాదవులు రాజకీయ చైతన్య అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల నుండి యాదవులను రాజకీయ ప్రాధాన్యత ఎదురుదలకు ఈ యొక్క శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భాష వేణి మల్లేశం, జిల్లా నాయకులు అమ్ముల కొమురయ్య, మండల అధ్యక్షులు ముక్కెర సదానందం, జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల రమేష్, నరసన్న రాజకుమార్, మహేందర్ సంపత్, కత్తుల ప్రశాంత్, చౌదరి మనోజ్, ఒదెలు, రాజేశం, అన్ని గ్రామాల ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## చివరి వడ్ల గింజ వరకు..
## మద్దతు ధరలకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం..

### సింగిల్ విండో చైర్మన్ సుగుణాకర్ రెడ్డి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

ఈ ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ బావుల వద్ద ముందస్తుగా వరినాట్లు వేసిన దొడ్డు, సన్నరకం వరి పంటలను రైతులు గత వారం రోజులుగా వరికోతలు ప్రారంభించారని ఆరబెట్టిన వరిధాన్యం ఇప్పుడిప్పుడే మార్కెట్‌కు వస్తుందని రైతుల పరిస్థితులను గమనించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధేశాల మేరకు వ్యవసాయ ప్రాథమిక సహాకార సంఘాల ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు



జరిగినట్లు అందులో భాగంగానే హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి, మాందాడ్‌పల్లి, సింగాపూర్ గ్రామాలలోని రైతుల కోసం బుధవారం ప్రభుత్వ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో అధ్యక్షులు గౌరు సుగుణాకర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ఎలక్ట్రానిక్ కాంటాకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వరిధాన్యం గ్రేడ్ – ఏ రకం కనీస మద్దతు ధర 2389, గ్రేడ్ – బి రకం 2369 రూపాయలు, ప్రభుత్వ మద్దతు ధరలకు కొనుగోలు చేపట్టినట్లు చైర్మన్ సుగుణాకర్ రెడ్డి తెలిపారు. రైతులు ఎట్టిపరిస్థితుల్లోను అవసరాల నిమిత్తమని.. అగ్గువ, సగ్గువ ధరలకు గ్రామాలలో, అటు కల్లాల వద్ద, ఇటు రైస్ మిల్లర్ల వద్ద క్యాన్‌వాసింగ్ బ్రోకర్లకు అమ్మి మోసపోవద్దని, ధాన్యాన్ని రెండు, మూడు రోజుల పాటు అరబెట్టి తేమ లేకుండా శుద్ధి చేసుకుని కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తే.. ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని చైర్మన్ సుగుణాకర్ రెడ్డి తెలిపారు. సన్నరకం వరిధాన్యానికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వడ్లు అమ్ముకున్న రైతుకు మూడు రోజుల వ్యవధిలో వారు ఇచ్చిన బ్యాంకు ఖాతా నెంబర్‌కు సొమ్ము జమచేయడం జరుగుతుందని సుగుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అన్నాడి రవీందర్ రెడ్డి, నర్ర భగవాన్‌రెడ్డి, యాళ్ల యతీశ్వర్‌రెడ్డి, ఎనుగు సత్యనారయణ రెడ్డి, గూడురి ప్రతాప్‌రెడ్డి, బద్దం రాజేశ్వర్ రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## దోస్త్ మేరా దోస్త్.. తూ హై మేరి జాన్..

### ఈ సిపిది చాలా పెద్ద మనస్సు గురూ..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

సమాజంలో మనందరికి చిన్ననాటి నుండి పోలీస్ అనే ఆ పదం గ్రామాలలో, పట్టణాలలో పోలీస్ అంటేనే ఒక ఫోబియా(భయం) ఉంటుంది. పోలీసులను చూస్తే తప్పు చేసిన వారు అక్కడి నుండి కనుమరుగైపోతారు. కొంతమంది ఉన్నత చదువులు చదివి, ఉత్తమ పౌరులుగా సమాజంలో రాణించి అత్యున్నతమైన గౌరవ ప్రదమైన వృత్తిలో ఉన్నప్పటికి వారిలో ప్రేమానురాగాలు, జాలి, కరుణ, మానవీయ విలువలకు అందులో స్నేహానికి ఉన్నతమైన స్థానం కల్పించి, సమాజానికే దర్పణంగా నిలుస్తారు. అలాంటిది కరీంనగర్ జిల్లా పోలీస్ కమీషనర్ మహ్మద్ గౌస్ అలం గొప్ప అధికార హోదాలో ఉన్నప్పటికి తనతో చదువుకున్న తన ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన మిత్రుడు స్వగ్రామానికి వచ్చాడని తెలుసుకుని ఆయన ఇంట జరుగుతున్న నోములు (లక్ష్మిపూజలకు) హాజరైన సంఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీస్ కమీషనర్ వస్తున్న విషయాన్ని ఈ ప్రాంత పోలీస్ ఉన్నతాధికారులు, వారి సిబ్బంది చీమకు కూడా తెలియకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. దీనితో సిపి గౌస్ అలం తన స్నేహితుడైన తోటి ఐపిఎస్ అధికారి చింత కుమార్ ఇంటికి వెళ్లి ఆయన్ని కలుసుకని వారిద్దరు చాలా సమయం కబుర్లు చెప్పుకున్నారు. ఇంటి బయట పోలీస్ సిబ్బంది గట్టి భద్రత ఏర్పాట్లు చేసుకున్నారు. నిత్యం 24గంటలు పోలీస్ వృత్తి నిబద్ధదతను సామాజిక బాధ్యతగా గుర్తించి, సమయానికి భోజనం చేయలేని పరిస్తితుల్లో పోలీస్ ఉద్యోగం.. సర్కస్‌లో తీగమీద నడిచినట్లు ఉంటుంది. అలాంటి

ఉన్నతాధికారి తన తోటి మిత్రుడు స్వగ్రామానికి వచ్చిన విషయాన్ని తెలుసుకుని, పోతిరెడ్డిపేటకు రావడాన్ని గ్రామస్తులు సిపి గౌస్ అలంను పెద్ద మనస్సున్న అధికారి.. గురూ అంటూ గ్రామాల్లో చెప్పుకుంటున్నారు. దోస్తానా అంటే ఇలా ఉండాలి.. దోస్త్ మేరా దోస్త్.. తుహై మేరి జాన్.. అన్న పదానికి నిలువెత్తు దర్పణంగా ఈ సిపి నిలిచారని పోతిరెడ్డిపేట గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో..

### పోలీస్ వ్యవస్థపై అవగాహన సదస్సు.. సిఐ రామకృష్ణ గౌడ్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

సమాజంలో పోలీస్ వ్యవస్థలేని ఈ సమాజాన్ని ఏ పౌరుడు కూడా ఏ రెప్పపాటు కాలం కూడా ఊహించలేని పరిస్థితులు చోటుచేసుకుంటాయి. పౌరునికి ఉన్న ప్రాథమిక హక్కులలో అనేక అంశాలకు భద్రతనిస్తూ, పౌరులకు భరోసాను కల్పిస్తున్న ఏకైక వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అని, కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎస్ రామకృష్ణగౌడ్



అన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్‌లలో స్థానిక కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులను పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ప్రజలు, పోలీస్ వ్యవస్థ అన్న అంశం వారికి అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. జిల్లా పోలీస్ కమీషనర్ అధేశాల మేరకు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు సిఐ తెలిపారు. పోలీస్ వ్యవస్థలో పోలీసుల బాధ్యత, కర్తవ్యాలు ప్రజల జవాబుదారితనంపై సిఐ విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదును ఏ విధంగా స్వీకరించాలి. డ్రంక్ ఆండ్ డ్రైవ్ ఎలా నిర్వహించాలి.. అత్యవసర సమయాలలో 100 డయల్ పనితీరు పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ ఏ విధంగా నమోదు చేయాలి. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై ఏ విధంగా విచారణ జరుగుతుంది. అని అనేక సమస్యలపై విద్యార్థులకు సిఐ రామకృష్ణ గౌడ్ అవగాహన కల్పించారు. విధి నిర్వాహణలో ప్రజల కోసం పోలీసులు ప్రాణాలు కోల్పయినప్పుడు వారి కుటుంబాలలో ఉత్పన్నమయ్యే సమస్యలు అప్పుడు సమాజ బాధ్యత అనేక విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్‌పెక్టర్లు, ఎఎస్సై, పలువురు కానిస్టేబుళ్లు, విద్యార్థినీ, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

## అభాగ్యుడికి ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## జైపూర్ కాలు అందజేత.. గుణసాగర్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో రామన్నపల్లికి చెందిన పూరెల్లి రాజయ్యకు కొద్ది రోజుల క్రితం ప్రమాదంలో తన కుడికాలు కోల్పోయాడు. ఒంటి కాలుతో జీవితం వెల్లదిస్తున్న రాజయ్యకు వారి కుటుంబ సభ్యులు ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఐపిఎస్ సీనియర్ అధికారి పరికిపండ్ల నరహరి చొరవతో శ్రీ భగవాన్ మహావీర్ ట్రస్ట్ హైద్రాబాద్ వారి సౌజన్యంతో రాజయ్యకు జైపూర్ కృత్రిమ కాలును అమర్చడం జరిగిందని గాదె గుణసాగర్ వెల్లడించారు. గత 10 సంవత్సరాలుగా ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పరిధిలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు విద్యా, వైద్యం, ఉపాధి కార్యక్రమాలను అందిస్తూ తలసేమియా వ్యాదిన పడిన చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు మారుమూల గ్రామాలలో నిర్వహిస్తూ, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు అనేక ఏజెన్సీ ప్రాంతాలలో సమకూర్చడం జరిగిందన్నారు. రెండు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉచిత కంటి శిబిరాలు, వికలాంగులకు ప్రత్యేకంగా క్యాంపులు ఏర్పాటు చేసి, అనేక మందికి ప్రభుత్వ పరంగా సహకారాలు అందించడం జరిగిందన్నారు. ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో అత్యున్నత స్థాయిలో ఉద్యోగం చేస్తూ, జన్మభూమిపై మమకారంతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి, పలు స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహించడం పట్ల హుజురాబాద్ నియోజకవర్గంలో సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. ఈ కార్యక్రమంలో రాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.



## హుజూరాబాద్ వార్త



## చిరకాల కోరిక.. నెరవేరిన వేళ..

### బేతిగల్ గ్రామంలో ప్రజల ఆనందోత్సవాలు..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

ప్రజల ఓట్లతో పాలక ప్రభుత్వాలు వస్తుంటాయి.. పోతుంటాయి.. ప్రజల కనీస మౌళిక సదుపాయాలను పట్టించుకునేవారు అందులో కొందరే ఉంటారు. ఆ గ్రామం అంటే అదేదో రాష్ట్ర సరిహద్దుల్లో లేదు.. ఆ గ్రామం పేరు చెబుతేనే దేశంలో.. విదేశాల్లో ఒక ల్యాండ్ మార్క్‌గా ఉంటుంది. అదే



కరీంనగర్ జిల్లా వీణవంక మండలం బేతిగల్ గ్రామం. గత 40 సంవత్సరాలుగా ఆ గ్రామంలో వరి, మొక్కజొన్న, మిరప అనేక సంకర జాతి విత్తనాలను మల్టినేషన్ కంపెనీలు ఈ ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని, సంవత్సరం పొడవున సీడ్ విత్తనాల పంటలు తీసి, వారిదైన పద్దతిలో మేలు రకం గింజలను నాసిరకం గింజలను వేరు చేసి, బేతిగల్ గ్రామ ల్యాండ్ మార్క్‌తో ఇక్కడి నుండి విత్తనాలు విత్తన కంపెనీలకు సరఫరా అవుతాయంటే అశ్చర్యపడవల్సిన అవసరం లేదు. అలాంటి ఈ బేతిగల్ గ్రామం నుండి కరీంనగర్ జిల్లా కేంద్రానికి గానీ, వీణవంక మండల కేంద్రానికి, జమ్మికుంట మండల కేంద్రానికి 30ఏళ్లుగా ఎర్రబస్సులు లేవంటే అతిశయోక్తి కాదు. అలాంటిది బేతిగల్ గ్రామస్తుల ప్రజల విజ్ఞప్తుల మేరకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లి బేతిగల్ నుండి కరీంనగర్ జిల్లా కేంద్రానికి వయా శంకరపట్నం ద్వారా బుధవారం హుజురాబాద్ డిపోకు చెందిన ఆర్టిసీ బస్సును గ్రామస్తుల సహకారంతో కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడంతో ప్రజల చిరకాల కోరిక నెరవేరిపోయింది. బేతిగల్ గ్రామం నుండి ప్రతినిత్యం వ్యవసాయ అవసరాల కోసం కరీంనగర్ వెళ్లే రైతులు, కళాశాలలకు వెళ్లే విద్యార్థినీ, విద్యార్థులు ఆసుపత్రులకు వెళ్లే వారు అందరికి ఈ బస్సు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కాంగ్రెస్ నేత ఓడితల ప్రణవ్ అన్నారు. బస్సు ప్రారంభోత్సవానికి వచ్చిన ఓడితల ప్రణవ్‌కు గ్రామస్తులు బాణసంచా పేల్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ బస్సు కోసం బేతిగల్ గ్రామ ప్రజలు ఏళ్ల తరబడిగా ఎదురుచూస్తున్నారని, వారి కళ ఈ రోజు సాకారం అయినందుకు తనకు ఆనందంగా ఉందన్నారు. ప్రతిరోజు ఈ బస్సు హుజురాబాద్ నుండి జమ్మికుంట, జమ్మికుంట నుండి బేతిగల్, బేతిగల్ నుండి శంకరపట్నం మీదుగా కరీంనగర్ వరకు నడుస్తుందని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఈ బస్సులో ఆదార్‌కార్డు ఉన్న మహిళలందరికి ఉచిత ప్రయాణం ఉంటుందని ఆయన అన్నారు. ఈ రూట్‌లో బస్సు నడవడం వల్ల గ్రామస్తులకు ప్రయాణ సమయం తగ్గుతుందని ఆయన అన్నారు. మహాలక్ష్మి పథకం మహిళలందరికి వర్తిస్తుందన్నారు. గ్రామానికి బస్సు కోరగానే అందించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రణవ్‌బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# సరైన వైద్యం అందించక కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వైద్యులు

### ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణిలో కార్మికులకు సరైన వైద్యం అందించక వారి ప్రాణాలతో వైద్యులు చెలగాటం ఆడుతున్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం ఆరోపించారు. బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్‌కు డెలివరీ కోసం వచ్చిన గర్భిణీకి సకాలంలో సరైన వైద్యం అందించక పోవడం వల్ల గర్భస్థ శిశువు మరణించించిదని, దీనికి కారణం హాస్పిటల్ గైనకాలజిస్ట్ అని వారు ఆరోపించారు. ఏరియా హాస్పిటల్‌లో లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన విలువైన వైద్య పరికరాలు ఉన్నా నిపుణులు లేక పోవడం వల్ల అవి నిరుపయోగంగా ఉంటున్నాయని, వైద్య పరికరాలు పని చేసే విధంగా నిపుణులను నియమించి కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని గత ఏడాది వైద్యాధికారులకు, సింగరేణి యాజమాన్యంకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా



యాజమాన్యం గోదావరిఖని ఏరియా హాస్పిటల్‌లో జరిగిన గర్భస్థ శిశువు మరణానికి కారణమైన గైనకాలజిస్ట్, సంబంధిత డాక్టర్‌లపై తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి లో లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన విలువైన వైద్య పరికరాలను నిర్వహించే విధంగా వైద్య నిపుణులను వెంటనే నియమించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు దాసరి శ్రీనివాస్, అటికేటి రాజు, బి.సంతోష్ రెడ్డి , నందిని నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకుల్లో భద్రతపై గోదావరిఖని వన్‌టౌన్ సిఐ తనిఖీలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

బ్యాంకుల్లో భద్రతపై గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వన్‌టౌన్ పక్కన ఉన్న ఎస్‌బిఐ, న్యూఅశోక్ థియేటర్ పక్కన ఉన్న యూనియన్ బ్యాంక్, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌లలో ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి బుధవారం తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని మిగతా బ్యాంకుల్లో భద్రతపై ఎస్ఐ రమేష్ తనిఖీలు చేపట్టారు. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో, ఎటిఎంల వద్ద తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సిఐ ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ సిసి కెమరాలు బ్యాంకుల భద్రత ప్రయోజనాల కోసం కలిగి ఉండాలని సూచించారు. తదనుగుణంగా బ్యాంకు భద్రతాంశాలపై బ్యాంకు ఆవరణ అంతా కవర్ అయ్యేలా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్, సెక్యూరిటీ గార్డ్, సిసి కెమెరాలు, లైటింగ్, సెక్యూరిటీ గార్డ్ ఏర్పాటు, బ్యాంకుల్లో భద్రతా లోపాలు ఉండకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. బ్యాంక్‌కు వచ్చే కస్టమర్‌లకు ఎవరైనా ఎక్కువ సమయం బ్యాంక్‌లో



ఉన్నట్టు అనుమానస్పదంగా అనిపిస్తే సమాచారం అందించాలన్నారు. బ్యాంకు నుండి డబ్బులు డ్రా చేసుకొని వెళ్లేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా కస్టమర్లకు అవగాహన కల్పించాలని బ్యాంక్ అధికారులకు సిఐ సూచించారు.

## రేపు పలు రకాల వ్యాధులకు ఉచితంగా ఆపరేషన్లు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కరీంనగర్‌లోనిఆసుపత్రిలో కొన్ని రకాల వ్యాధులకు ఆపరేషన్లు ఉచితంగా రేపు శుక్రవారం రోజున చేయించడం జరుగుతందని లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు, లయన్స్ ఐ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శాశ్వత సభ్యులు లయన్ పూదరి దత్తాగౌడ్ తెలిపారు. అన్ని రకాల కంతులు/గడ్డలు, థైరాయిడ్ వాపు, రొమ్ము కంతులు,కడుపులో గడ్డ/కంతి, జీజం కుట్టు, హైడ్రోసీల్(బుడ్డ), కాళ్ళ నరాలు ఉబ్బుట వంటి వ్యాధులతో బాధపడేవారికి మాత్రమే ఉచిత ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వీరికి ఉచిత భోజనం, పరీక్షలు, ఆపరేషన్లు, మందులు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వెంట తీసుకరావాల్సిన ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ కలర్ జిరాక్స్, వ్యాధి తీవ్రతను బట్టి రెండు మూడు రోజులు ఆసుపత్రిలో ఉంచుకోవడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9652664118 సంప్రదించాలని పేర్కొన్నారు.

## రూ.10లక్షల బీమా చెక్ అందజేత

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలంలోని సబ్బితం గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికునిగా పని చేస్తూ ఏడేళ్ల నర్సయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఇండియన్ ఓవర్సిస్ బ్యాంక్ ప్రతినిధులు రూ.10 లక్షల భీమా చెక్కును కుటుంబ సభ్యులకు బుధవారం అందించారు. నర్సయ్యకు బ్యాంకులో ఖాతా ఉండటంతో ఐఓబి సురక్ష పథకం కింద రూ.354 చెల్లించగా ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో రూ.10 లక్షల భీమా వర్తించినట్లు బ్యాంక్ మేనేజర్ రమేష్ తెలిపారు. ప్రతీ ఒక్కరూ బీమా తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ క్యాషియర్ సతీష్, బ్యాంక్ సిబ్బంది ప్రసాద్, సాగర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలోని ఎంపీపీ ఎస్ తేలుకుంట పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల పదోన్నతులలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్‌ఎంగా పదోన్నతి పొంది బదిలీ పై వెళ్లిన పి. సునీతని జడ్పీహెచ్‌ఎస్ తేలుకుంట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు కే. రవీందర్, ఏఏపిసి చైర్మన్, ఉపాధ్యాయులందరూ ఆమెను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పి. సునీత ఎంపీపీ ఎస్ తేలుకుంట పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేశారు.విద్యార్థులకు ప్రత్యేక భోజనాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే.రవీందర్, ఏఏపిసి చైర్మెన్ జె.రజిత, ఉపా ధ్యాయులు కే.సంజీవరెడ్డి,ఎన్.మహేష్ కుమార్,కే.శ్రీనివాస్, ఎ.రజిత,ఎస్. గోపాల్, ఎం. శ్రీనివాస్,ఎం.వ్యాస క్రిష్ణ,ఎ.రాజశేఖర్,ఎ.రాజు పాల్గొన్నారు.

## 6న గోలివాడలో గోదావరి మహా హారతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

నవంబర్ 6న అంతర్గాం మండలంలోని గోలివాడ గోదావరి నదీ తీరాన గోదావరి మహా హారతి కార్యక్రమం నిర్వహించనున్నామని గోదావరి హారతి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకటరమణ తెలిపారు. అంతర్గాం మండల కేంద్రంలో గోదావరి హారతి ఉత్సవ సమితి సభ్యులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగా కార్తీకమాసంలో నిర్వహించే గోదావరి మహా హారతి కార్యక్రమం నవంబర్ 6న గురువారం సాయంత్రం 6 గంటలకు గోలివాడ గోదావరి తీరాన నిర్వహించుటకు సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. లోక కళ్యాణార్థం నిర్వహించే ఈ మహత్తర కార్యక్రమంలో 20 గ్రామాలకు సంబంధించిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై గోదావరి మాత ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు కంద లోకనాథం, మాడ ప్రభాకర్ రెడ్డి, తమ్మనవేణి మల్లేశం, బాలసాని సత్యం, మోహన్ రావు తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## సింగరేణి విశ్రాంత ఉద్యోగుల మెడికల్ కార్డు రెన్యూవల్ చేయాలి

### సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్

గోదావరిఖని, ప్రభాతవార్త:



నవంబర్ నెలలో సమర్పించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల మెడికల్ కార్డు రెన్యూవల్ చేయాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ 4.0 కార్యక్రమాన్ని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు స్వాగతిస్తుందని తెలిపారు. కానీ సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ప్రతి సంవత్సరం పెన్షన్ కొరకు లైఫ్ సర్టిఫికెట్‌తో పాటు సింగరేణి యాజమాన్యం జారీ చేసిన కాంట్రిబ్యూటరీ పోస్ట్ ర్కిటెర్ మెడికేర్ స్కీం(సిపిఆర్ఎంఎస్) మెడికల్ కార్డ్ రెన్యూవల్ కొరకు రిటైర్డ్ ఉద్యోగితో పాటు జీవిత భాగస్వామి కూడా ౖలెఫ్ సర్టిఫికెట్ సమర్పించే అవసరముందని, పెన్షన్ కొరకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ వారికి, సీపీఆర్ఎంఎస్ కార్డు రెన్యూవల్ కొరకు సింగరేణికి సమర్పించాలని, సీఎంపిఎఫ్ వారు నిర్వహించే డిజిటల్ ౖలెఫ్ సర్టిఫికెట్ 4.0 కార్యక్రమంలో సీపీఆర్ఎంఎస్ కార్డ్ రెన్యూవల్ చేసుకునే అవకాశం లేదన్నారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ వారు నిర్వహించే డిజిటల్ ౖలెఫ్ సర్టిఫికెట్ 4.0 స్పెషల్ డ్రైవ్ శిబిరాల్లో కొంతమంది విద్యావంతు్కలెన సింగరేణి ఉద్యోగులను నియమించి రిటైర్డ్ ఉద్యోగుల సిపిఆర్ఎస్ కార్డ్ రెన్యూవల్ చేయడం వలన విశ్రాంత ఉద్యోగులకు శ్రమ భారం తగ్గడానికి దోహద పడుతుందని సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు తరుపున యాజమాన్యాన్ని వేడుకున్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

### డిపిఓ వీరబుచ్చయ్య

ముత్తారం, ప్రభాతవార్త:



గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని డిపిఓ వీరబుచ్చయ్య గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ముత్తారం మండలంలో డిపిఓ వీరబుచ్చయ్య బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు నిత్యం గ్రామాల్లో సందర్శిస్తూ ఎక్కడ పారిశుద్ధం లోపించిన గుర్తించి, వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. అంతేగాకుండా గ్రామాల్లో పూర్తి స్థాయిల్లో పన్నులను వసూళ్లు చేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలకు ఎక్కడా ఎలాంటి సమస్యలు ఎదురవ్వకుండా అన్ని రకాల చర్యలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితరులున్నారు.

## మండల పార్టీ అధ్యక్షున్ని పరామర్శించిన ప్రణవ్

వీణవంక, (ప్రభాత వార్త):

వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి అనారోగ్యానికి గురై చికిత్స పొంది ఇంటికి చేరుకొన్న సమాచారం అందుకొన్న ప్రణవ్ అతని ఇంటికి చేరుకొని పరామర్శించారు.

-- సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...

వీణవంక మండలంలోని బేతిగల్ లో 4, వల్బాపూర్ లో 3 సిఎంఆర్ఎఫ్



చెక్కులను లబ్ధిదారులకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నేతలు చిన్నాల ఐలయ్య,హుస్సేన్, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, యువ నాయకుడు కొమ్మిడి రాకేశ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లు మాదాసు సునీల్, కామిడి శ్రీపతి రెడ్డి, నేతలు మాసాడి చొక్కా రావు, అనిల్, అమర్, రంగయ్య, పత్తి సమ్మి రెడ్డి తో పాటు వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.

## జిల్లా ఖోఖో పోటీలలో హుజురాబాద్ జట్టు ద్వితీయ స్థానం

హుజురాబాద్ టౌన్, (ప్రభాత వార్త):

ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్.జి.ఎఫ్ అండర్ - 17 విభాగంలో




బాలుర జట్టుకు జరిగిన జిల్లా స్థాయి ఖోఖో పోటీలలో హుజురాబాద్ జట్టు ద్వితీయ స్థానం పొందిందని హుజురాబాద్ మండల ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి చిరుత శ్రీనివాస్ తెలిపారు. కాగా ప్రథమ స్థానం మానకొండూర్ మండలం జట్టు పొందింది. ఈ పోటీలో అనంతరం ఈ జట్ల నుండి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేస్తారు.

## ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు

హుజురాబాద్ టౌన్, (ప్రభాత వార్త):

ఆదివాసి ముద్దుబిడ్డ, తెలంగాణ సాయుధ పోరాట వీరుడు కొమరం భీమ్ 125వ జయంతి వేడుకలు బుధవారం ఏబివిపి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కొమురం భీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోస్కుల అజయ్ మాట్లాడుతూ భారతదేశంలో ఆదివాసీల హక్కుల కోసం ఆదివాసీల పై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన నాయకుడు కొమురం భీమ్ అని అన్నారు. "జల్‌జంగిల్‌జమీన్ నినాదానికి ప్రతీకగా కొండ, కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించి ఆదివాసీ ప్రజలకు అడవి పై హక్కు సామాజిక న్యాయంలో భాగమని, రణభేరి మోగించింది కొమరం భీమ్ అని అన్నారు. నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన వ్యక్తి కొమురం భీం అని అన్నారు. ఈ సెమినార్ లో నగర కార్యదర్శి కోయాల అంజి, సంయుక్త కార్యదర్శి అభిలాష్, సాయి, చరణ్, సిద్ధు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు

**మల్యాల, ప్రభాతవార్త,** నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో జగిత్యాల, కరీంనగర్ లో పనిచేయటకు గాను ఉద్యోగ అవకాశాలు కల్పించుటకై జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆధ్వర్యంలో ఈనెల 24న నిర్వహించే ఇంటర్వ్యూలకు ఆసక్తిగల అభ్యర్థులు హాజరుకావాలని జగిత్యాల జిల్లా ఉపాధి కల్పనాధికారి సత్తెమ్మ ఒక ప్రకటన తెలిపారు, జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాలో, శ్రీ లలిత కిడ్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి జగిత్యాలలో థియేటర్ అసిస్టెంట్ ( 2) మా కామాఖ్య హాస్పిటల్లో (1) కరీంనగర్లోని వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో (50) సేల్స్ ఎగ్జిక్యూటివ్, కస్టమర్ కేర్, ఎగ్జిక్యూటివ్స్, అడ్వైజర్, టెక్నీషియన్స్, డ్రైవర్స్, ఎవల్యూటర్స్, తదితర ఉద్యోగాలలో భర్తీ చేయటకు గాను కనీసం డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు 2035ఏళ్ల వయసు లోపు గలవారు, థియేటర్ అసిస్టెంట్ కి ఒక సంవత్సరం అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 24న జగిత్యాల కలెక్టరేట్లోని రెండవ అంతస్తులోని రూమ్ నెంబర్ 218 జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ఇంటర్వ్యూకు అభ్యర్థులు తమ అర్హతకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని ఉపాధి కల్పనాధికారి కోరారు,

## హుజురాబాద్ లో ఘనంగా స్వేరోస్ డే వేడుకలు

జమ్మికుంట/హుజురాబాద్, (ప్రభాత వార్త):



హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం స్వేరోస్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం స్వేరోస్ జిల్లా అధికార ప్రతినిధి అకినపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మగౌరవం అనే నినాదాలతో స్వేరో మొదలైందని అన్నారు. పేద బిడ్డలకి ఉన్నత చదువులు ఇవ్వాలనే గొప్ప ఉద్దేశంతో ఎస్ఆర్ శంకరన్ స్థాపించిన గురుకులల్లో ఎంతో మంది ఉన్నత చదువులు చదువుతున్నారని అన్నారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కృషి తో మాలవత్ పూర్ణ, ఆనందులు ఎవరెస్ట్ శిఖరం ఎక్కగలిగారని అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వల్ల స్వేరోస్ అన్ని రంగాల్లో ముందుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, వేల్పుల ప్రభాకర్, రామగిరి అంకూస్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల అధ్యాపకులకు అందని జీతాలు..

### నాలుగు మాసాలుగా పస్తులు..

### దేవంపల్లిలో చాక్ డౌన్ నిరసన..

మానకొండూర్, (ప్రభాతవార్త):



ప్రభుత్వ అధికారుల నిరక్ష్యం గురుకుల అధ్యాపకుల కు పాలిటి శాపంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా గురుకుల అధ్యాపకులకు నాలుగు మాసాలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఆయన ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని దీంతో పస్తులు ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ రాష్ట్ర అధ్యాపకుల పిలుపుమేరకు దేవంపల్లి గురుకు లంలో చాక్ డౌన్ నిరసన వ్యక్తం చేశారు. ముందుగా గురుకుల అధ్యా పకులు కళాశాల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం కు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా గురుకుల అధ్యాపకులు మాట్లాడుతూ.. అధ్యాపకుల సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించి తక్షణమే పెండింగ్ లో ఉన్న వేతనాలను మంజూరు చేయాలని కోరారు. తమ సమస్యలు పరిష్కరించేంతవరకు చాక్ డౌన్ నిరసన వ్యక్తం కొనసాగుతుందన్నారు.

# చొప్పదండి వార్త

## జి ఏస్ టి తగ్గింపుతో అన్ని వర్గాలకు మేలు

### బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** మోడీ సర్కార్ తీసుకున్న జీఎస్టీ పన్నుల తగ్గింపుతో సబ్బులు పేస్టుల నుండి సిమెంట్ దాక టీవీల నుండి మోటార్ సైకిళ్ళు , కార్లు, ట్రాక్టర్ లు , వరి కోత మిషన్ల ధరలు తగ్గి అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పలు దుకాణాలను సందర్శించి జీఎస్టీ పై పరిశీలించారుఈ సందర్భంగా జిఎస్టి తగ్గింపు తో లబ్ధి పొందుతున్న వినియోగదారులకు బిజెపి నాయకులు మిఠాయి తినిపించి శాలువా కప్పి సన్మానించారు. జీఎస్ టి లాభాలు ప్రజలకు అందిస్తున్నందుకు దుకాణాల నిర్వాహకులను సింగిరెడ్డి కృష్ణారెడ్డి అభినందించారు. జి ఏస్ టి చట్టాలు కఠినంగా ఉన్నందున జి ఏస్ టి లాభాలు ప్రజలకు ఖచ్చితంగా అందించ వలసిన బాధ్యత వ్యాపారులు తీసుకోవాలని ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి వాణిజ్య సంస్థలకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్లాపూర్ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, బిజెపి చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్, గుండేటి శివ,జిట్టు కుమార్,తాడూరి రామకృష్ణ,గుండె వెంకటేష్ ,అర్గవెల్లి శ్రీను,స్వర్గం కళ్యాణ్, గుజ్జేటి శ్రీకాంత్, పెద్ది సాగర్, బొడిగె శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు విద్యార్థుల ఆర్థిక చేయూత



**చొప్పదండి ప్రభాతవార్త,** మండల పరిధిలోని రాగంపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు కోల్పోయిన విద్యార్థికి ఆర్థిక చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకుఈ ప్రాథమిక పాఠశాల లో 5 వ తరగతి చదువుతున్న దీకొండ స్వాద్విన్ కుమార్ తండ్రి అశోక్ ఆదివారం హార్ట్ ఎటాక్ తో మరణించాడు. తల్లి, నానమ్మ, తాతయ్య ఇది వరకే చనిపోయి నందున స్వాద్విన్ కుమార్ అనాథగా మారినందున ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు కలిసి 10000 పది వేల రూపా యలను విద్యార్థి బ్యాంక్ ఖాతాకు జమ చేసి ఖాతా బుక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.రవీందర్, ఉపాధ్యాయులు విజయలక్ష్మి ,కే.సాయన్న బిజిలి,కనకయ్య, శశికళ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు గసికంటి సోనియా కుమార్ ,దీకొండ మారుతి తదితరులు పాల్గొన్నారు.

# దళారులకు ధాన్యం విక్రయించవద్దు

**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**-కోనరావుపేట మండలాల్లో కొనుగోలు కేంద్రం ప్రారంభం**

కోనరావుపేట రూరల్, ప్రభాత వార్త:





ధాన్యం దళారులకు విక్రయించవద్దని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వట్టిమల్ల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, బుధవారం ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఈ ఖరీఫ్ సీజన్ లో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. దాదాపు జిల్లా వ్యాప్తంగా 240 వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 మద్దతు ధర కల్పిస్తున్నామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా బోనస్ అందిస్తామని ప్రకటించారు. రైతులు అధికారుల సూచన మేరకు ధాన్యం తరలించాలని, తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు. కనగర్తి గ్రామంలో రైతుల సంఖ్య ఎక్కువని, వారికి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని విప్ తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.రూ. 20 లక్షల కోట్ల రుణ మాఫీ..ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం రూ. 20 లక్షల కోట్ల రుణ మాఫీ చేసిందని వెల్లడించారు. నూతన రేషన్ కార్డులు జారీ చేశామని, ఇప్పటికే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేశామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని విప్ గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నామని, రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణకు అందరి సలహాలు, సూచనల మేరకు ముందుకు వెళ్తున్నామని వివరించారు. రాజన్నకు విశేష పూజలు, భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మూలవాగు, పెంటివాగుపై బ్రిడ్జిలు నిర్మిస్తామని విప్ తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్లు తాళ్లపల్లి ప్రభాకర్,కోనరావుపేట ఫ్యాక్స్ చైర్మెన్ బండ నర్సయ్య, వైస్ చైర్మన్ భూమి రెడ్డి, మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన బార్ కార్యవర్గం

**శాలువాతో సన్మానించి,పూల మొక్క అందజేత**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మయి ఆరు నెలల కాలం మెటర్నిటీ సెలవులో వెళ్లి, బుధవారం తిరిగి మళ్ళీ బాధ్యతలు చేపట్టడంతో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అం దించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బెంచ్ కు బార్ కు మధ్య సత్సంబంధాలు బలంగా ఉండాలని, న్యాయవాదులకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ గుజ్జే మనోహర్, సీనియర్ ఈసీ మెంబర్ కనికరపు శ్రీనివాస్, లేడీ రిప్రజెంటివ్ జక్కుల పద్మ, జూనియర్ ఈసీ మెంబర్లు యమ తిరుపతి, బూర సరిత ఉన్నారు.

# వేములవాడలో సిఐటియు మహాసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా సిఐటియు మహాసభల పోస్టర్ ఆవిష్కరణను జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం అశోక్ బుధవారం వేములవాడ తెలంగాణ చౌక్ లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సిఐటియు నాల్గవ మహాసభలు ఈనెల 29 30 తేదీలలో రెండు రోజులపాటు సిరిసిల్లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వలన శ్రామిక వర్గం ఎదుర్కొంటున్న సవాళ్ల వాటిని అధిగమించడానికి ఉద్యమ పోరాటాలు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందనీ తెలిపారు. రెండు రోజులపాటు జరిగే మహాసభలకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పరిశ్రమలు, సంస్థలలో పనిచేయుచున్న పర్మనెంట్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సంఘటిత అసంఘటిత రంగల కార్మికులు టీమ్ వర్కర్లు జిల్లాలోని మున్సిపల్ కార్మికులు గ్రామపంచాయతీల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు సరిపెల్లి నరేష్ కార్యదర్శి దొబ్బల లచ్చయ్య యూనియన్ రాష్ట్ర నాయకులు వావిలాల లక్ష్మి ్మ పట్టణ ఉపాధ్యక్షులు వావిలాల రాధ పుప్పాల మమత తదితర కార్మికులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు శర్వాణి

కోనరావుపేట రూరల్, ప్రభాతవార్త:



రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు కోనరావుపేట మండలం నిజామాబాద్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన గుండా శర్వాణి ఎంపికైనట్లు పాఠశాలల సెక్రటరీ నర్రా శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పెద్దపల్లిలో జరిగిన అండర్ 14 ఉమ్మడి జిల్లా చెస్ పోటీల్లో శర్వాణి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైందని తెలిపారు. శర్వాణి చెస్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి రెండవసారి ఎంపిక అవడం హర్షణీయమని హెచ్ఎం షాహబుద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఉపాధ్యాయులు, పీఈటి అజయ్ కుమార్, శర్వాణిని అభినందించారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో ఫ్యాక్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు.రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 20 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు.కొనుగోలు చేసిన ధాన్యం పంపిణీ చేయడం కోసం అదనంగా నూతన లారీ ఏజెన్సీలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు.సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ. 500 ఇస్తున్నదని, గతంలో వడగళ్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు ఆదుకున్నామని పేర్కొన్నారు..పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పలిన్ కవర్లు, గన్ని సంచులు,ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని విప్ ఆదేశించారు. రైతులు పండించిన పంట చివరి గింజా వరకు కొంటామని పేర్కొన్నారు..

## రాజన్నను దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ సతీమణి

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సతీమణి బండి అపర్ణ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేపట్టారు. కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు ఆమెకు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ఈవో ఎల్.రమాదేవి స్వామి, అమ్మవార్ల వస్త్రాలు, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.



# రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

చందుర్తి అక్టోబరు 22 ప్రభాతవార్త:

చందుర్తి మండలం మర్రిగడ్డ చందుర్తి గ్రామాల మధ్య బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం చందుర్తి మండల కేంద్రానికి చెందిన మోతే రాములు బైక్ పై వెళుతుండగా అదుపుతప్పి కింద పడ్డాడు. రాములకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108 అంబులెన్స్ సమాచారం అందించారు. బాధితున్ని చికిత్స నిమిత్తం వేములవాడలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది వెంకట రమణారెడ్డి, చాణిక్య తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# స్వయంపాలన, అస్తిత్వ ఉద్యమాల వేగుచుక్క కొమురం భీం

### మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని రూరల్ ప్రభాతవార్త:

ఆదివాసీల హక్కుల కోసం పోరాటాలు చేసిన వీరుడు, స్వయంపాలన, అస్తిత్వ ఉద్యమాల వేగుచుక్క కొమురం భీం అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ఐటీ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుదిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు బుధవారం మంథని లోని క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో కొమురభీం జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీం చిత్ర పటానికి పూలమాల వేసి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాలర్పించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన యోధుడు కొమురం భీం అని అన్నారు. తెలంగాణ విముక్తి కోసం అసఫ్ జహి రాజవాసానికి వ్యతిరేకంగా పోరాడిన వీరుడు కొమురం భీం అని అన్నారు. కొమరం భీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడాడని, ఇతను అడవిని జీవనోపాధిగా చేసుకొని, అన్ని రకాల నిజాం అధికారాలను తోసిపుచ్చాడని అన్నారు. ఇతను నిజాం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడని, పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా, తమ భూమిలో తమదే అధికారం అని జల్ జంగల్ జమీన్



(భూమి. అడవి.నీరు మాదే) అనే నినాదంతో ఉద్యమించి కొమురం భీం వీరమరణం పొందాడని అన్నారు. కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగమని నినదిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, టీజీఈఅర్సి సలహాదారు శశిభూషణ్ కాచే, ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యనారాయణ, నాయకులు జనగామ నరసింహా రావు, చంద్రు రాజమల్లు, నాగుల రాజయ్య, ఎరుకల మధు, అక్కపాక సది, కొండ మహేందర్, నాగరాజు, దొరగొర్ల శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, పర్శవేని మోహన్, వరుణ్, తదితరులు, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సహకార బ్యాంకు డిపాజిట్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### కేడీసిసి బ్యాంకు ఏటీఎం రాజశేఖర్

మంథని ప్రభాతవార్త:



సహకార బ్యాంకు డిపాజిట్ పథకాలను ప్రజలు సద్వినియోగ చేసుకోవాలని కేడీసిసి బ్యాంకు ఏజిఎం లోకే రాజశేఖర్ కోరారు. బుధవారం బ్యాంకు ,ఏజీఎం ఇంతియాజ్ ఆలీ, డి జిఎం బ్రహ్మానందరావు, మేనేజర్ ఉదయశ్రీ, బ్యాంకు, సహకార సంఘం సిబ్బంది మంథని పట్టణంలో ఇంటింటా తిరుగుతూ కేడీసిసి డిపాజిట్ పథకాలపై అవగాహన కల్పిస్తూ డిపాజిట్ లు సేకరించారు. ఈ సంద ర్భంగా కేడీసిసి బ్యాంకు ఏజిఎం లోకే రాజశేఖర్ మాట్లాడుతూ సహకార బ్యాంకు చేసే డిపాజిట్ల పై ఖాతా దారులకు పూర్తి భద్రత ఉంటుందని తెలిపారు. ఇతర బ్యాంకు లకంటే ఎక్కువగా సహకార బ్యాంకు లో డిపాజిట్స్ పై అధిక వడ్డీ రేటు పొందవచ్చని తెలిపారు. 333రోజులకు గాను సాధారణ పౌరులకు వడ్డీ రేటు 8శాతం, సీనియర్ , మహిళలకు అత్యధికంగా వడ్డీ రేటు ఉందని, దీనిని ప్రజలు, ఖాతాదారులు ఉపయోగించుకోవాలని కోరారు. అంతే గాకుండా బ్యాంక్ ద్వారా దీర్ఘకాలిక, గోల్డ్ లోన్స్, హౌజింగ్ లోన్స్, విదేశీ విద్యా ఋణాలు, మార్టిగేజ్ ఋణాలు, ఎస్ హెచ్ జి, జెఎల్ జి ఋణాలు, అలాగే ఇళ్ల రిపేరుకు, ఇంటిరియర్ డెకరేషన్ కు, పిఎంఇజిపి, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ ఋణాలు సేరి కల్చర్, ఆయిల్ ఫాం తోటల పెంపకానికి ఋణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. బ్యాంక్ ద్వారా ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా పథకాలను ఖాతాదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డిఈ లు సందేబోయిన శ్రీనివాస్, దిలీప్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్లు మాచిడి శ్రీనివాస్, పోతరాజు సతీష్ కుమార్, బూడిద వసంత, కీర్తన, లాస్య, బ్యాంకు సిబ్బంది మహేందర్, అమరేందర్, మహేశ్వరి, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, దుబ్బాక సదాశివ్, నారమల్ల విద్యాసాగర్, బొద్దుల సమ్మయ్య, పైడా కుల రాకేష్, గుడెల్లి మధుమోహన్, మోతుకూరి శేఖర్, రాగం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాలు

### పోత్కపల్లిలో ఓపెన్ హౌస్ నిర్వహించిన ఎస్సై రమేష్

ఓదెల, ప్రభాతవార్త:





పోలీసు శాఖలో తమ ప్రాణాలను కోల్పోయిన అమరవీరుల స్మారకార్థంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 15 నుండి అక్టోబర్ 21 వరకు పోలీసు అమరవీరుల వారోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమం నిర్వహించ బడుతుంది. ఇందులో భాగంగా, పోలీసు శాఖపై విద్యార్థులకు అలాగే ప్రజల్లో అవగాహన పెంచే ఉద్దేశ్యంతో ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ ఆధ్వర్యంలో పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్సై దీకొండ రమేష్ ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ స్వయంగా పిల్లలకు ప్రజల రక్షణ కోసం పోలీసులు చేస్తున్న విధులు, పోలీసు చట్టాల గురించి, డయల్ 100, షీ టీమ్స్, కమ్యూనికేషన్ సిస్టం గురించి, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు, సైబర్ నేరాల గురించి, పోలీస్ శాఖ యొక్క విదులు, బాధ్యతలు, అందుబాటులో ఉన్న సేవలు, అలాగే సాంకేతిక పరికరాల గూర్చి వివరించారు.

# పిసిపిఎన్‌డిటి అడ్వైజరీ కమిటీ సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పిసిపిఎన్‌డిటి అడ్వైజరీ కమిటీ సమావేశం డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ వి.వాణిశ్రీ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌ఓ మాట్లాడుతూ జిల్లాలో 32 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయినాయని అన్నారు. వీటిలో ప్రతి నెల 10 కేంద్రాలను తనిఖీ చేస్తూ, అన్ని కేంద్రాలు తనిఖీ అయ్యేలా చూస్తున్నామని అన్నారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ప్రకారం పుట్ట బోయే బిడ్డ ఆడ, మగ అని చెప్పడం నేరమని, లింగ నిర్ధారణ చేసిన వారికి, చేయమని, అడిగిన వారికి మూడు సంవత్సరాల కజెలు శిక్ష, రూ.10వేల జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.రాకేష్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కె.రాజగోపాల్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు స్నేహ శ్రీపతి, డిపిఆర్‌ఓ జగన్, జిల్లా మాస్ మీడియా ఉపాధికారి ఎస్.వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# మంథని వార్త

# మెల్బోర్న్ ఎయిర్‌పోర్ట్‌లో మంత్రి శ్రీధర్‌బాబుకు ఘన స్వాగతం

మంథని ప్రభాతవార్త:



యాస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025లో పాల్గొనడానికి ఆస్ట్రేలియా వెళ్లిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కు తెలుగువారు ఘన స్వాగతం పలికారు. బుధవారం తెల్లవారుజామున మెల్బోర్న్ ఎయిర్‌పోర్ట్ కు చేరుకున్న మంత్రి శ్రీధర్ బాబును ఆహ్వానించిన మోనాష్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ అపర్ణ మోహన్ యేలిశెట్టి, అఖిల్ రెడ్డి పెండ్రి, మేడగొని హరితో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన విద్యార్థులు తెలుగు సంఘ ప్రతినిధులు ఉన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంత్రి శ్రీధర్ బాబు గారికి ఘన స్వాగతము పలికారు.

# పుట్టపాక గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా రేపాక లక్ష్మణ్

మంథని రూరల్ ప్రభాతవార్త:



రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు సూచన మేరకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆదేశానుసారం మంథని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంథని మండల పరిధిలోని పుట్టపాక గ్రామంలో యూత్ కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో అధ్యక్షునిగా రేపాక లక్ష్మణ్, ఉపాధ్యక్షులు కన్నూరి జగదీష్, ప్రధాన కార్యదర్శి ఐలి సతీష్, కార్యదర్శి ఇల్లుటం శివమణి, కోశాధికారి కన్నూరి సదయ్యా, అధికార ప్రతినిధి కల్వల యశ్వంత్, ప్రచార కమిటీ కన్వీనర్ ఎండి ఫయాజ్ కార్యవర్గ సభ్యులు, రోడ్డ నరేష్ కన్నూరి సాయి కుమార్, పవన్ కళ్యాణ్, బాబు, మునిగళ్ళ ప్రదీప్, కన్నూరి సుదర్శన్, రొడ్డ రాము, వెంకటేష్, ఆవుల సంపత్, మామిడి ఆదిత్య, చట్లపల్లి మణిదీప్, కొండపర్తి రాజేందర్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు ఐలి శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు చాట్లపల్లి సంతోష్, ఉపాధ్యక్షులు ఎడ్ల శ్రావణ్, నాయకులు కాల్వల రాజేశం, పోరెడ్డి తిరుపతి రెడ్డి, కన్నూరి రాజబాబు, శ్రీనివాస్, మిట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేటితో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగింపు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రిటైల్ మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరణ నేడు గురువారం సాయంత్రం 5గంటలతో ముగుస్తుందని పెద్దపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలోని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 27న ఉదయం 11గంటలకు పెద్దపల్లి బంధంపల్లిలోని స్వరూప గార్డెన్స్‌లో రిటైల్ మద్యం దుకాణాలకు సంబంధించిన డ్రా నిర్వహించనున్నట్లు తెలిపారు.



# కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

## ఏ ఎం సి చైర్మన్ భీమ సంతోష్

గొల్లపల్లి, ప్రభాతవార్త :

ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు విని యోగించుకోవాలని గొల్లపల్లి మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను బుధవారం ఏఎంసీ చైర్మన్ బీమ సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే ధాన్యాన్ని విక్రయించుకొని మద్దతు ధర పొందాలని ఏ గ్రేడ్ ధాన్యం వరికి 2389,సాధారణ రకం 2369, మొక్కజొన్నకు 2400 రూపాయలు మద్దతు ధర లభిస్తుందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించా లన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, ప్యాక్స్ సీఈఓ సుధాకర్,



ఏఎంసీ సెక్రటరీ వరలక్ష్మి, డైరెక్టర్లు అత్తెన శివయ్య,కట్ట లక్ష్మణ్ రావు,కొక్కుల జలందర్,నక్క రాజయ్య,గుంటుకుల నర్సయ్య,చాడ సత్తయ్య,మాజీ సర్పంచులు కాసారపు, అరవింద్ గౌడ్,ఉప సర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్, మరియు కాంగ్రెస్ నాయకులు, కొండ్ర గంగారెడ్డి,లంబ లక్ష్మణ్, చిర్ర దిలీప్,బొలిశెట్టి నరేష్,మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గ్రామస్తులకు ఉపయోగపడేలా వైకుంఠ రథాన్ని బహుకరిస్తున్నాం

## హైకోర్టు న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవి

ధర్మపురి,ప్రభాతవార్త:



తమ నాన్న జ్ఞాపకార్థం గ్రామస్తులకు ఉపయోగపడేలా వైకుంఠ రథాన్ని

బహుకరిస్తున్నామని హైకోర్టు న్యాయవాది జువ్వాడి శ్రీదేవి అన్నారు. ధర్మపురి మండలం, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ జువ్వాడి సూర్యారావు ఏడాది క్రితం మృతి చెందగా,తన జ్ఞాపకార్థం తమ పెద్ద కూతురు జువ్వాడి శ్రీదేవి బుధవారం తమ కుటుంబ సభ్యులతో కలిసి రూ.3 లక్షల విలువచేసే వైకుంఠ రథాన్ని గ్రామపంచాయతీ కార్యాలయానికి బహుకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ నాన్న సూర్యారావు గతంలో గ్రామ సర్పంచ్ ,,మండల పరిషత్ ఉపాధ్యక్షులు, లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ గా విధులు నిర్వహించి,ఎంతోమందికి సేవలందించారని గుర్తు చేసుకున్నారు. తమ నాన్న జ్ఞాపకార్థం గ్రామానికి ఏదైనా సేవ చేయాలని ఉద్దేశంతో ఇట్టి వైకుంఠ రథాన్ని తమ కుటుంబ సభ్యులందరం కలిసి బహుకరించామని పేర్కొన్నారు. ఇట్టివైకుంఠ రథాన్ని సక్రమంగా వినియోగించాలని ఆమె సూచించారు.

# పోలీస్ స్టేషన్ విధులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

## వేములవాడ పోలీస్ స్టేషన్ లో పోలీస్ అమరవీరుల దినోత్సవాల సందర్భంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల దినోత్సవాలను పురస్కరించుకొని ఓపెన్ హౌస్ కార్యక్రమం టౌన్ సీఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరు, ట్రాఫిక్ నిబంధాలపై అవగాహన కల్పించారూ.ఈ సందర్భంగా సీఐ వీరప్రసాద్ మాట్లాడుతూ, పోలీస్ వ్యవస్థ ఎలా పని చేస్తుందో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదు నుండి కేసు దర్యాప్తు, పరిష్కారం వరకు జరిగే ప్రక్రియను విద్యార్థులకు సవివరంగా వివరించారు.అదే



విధంగా, స్టేషన్లో ఉపయోగించే పరికరాలు, ఆధునిక సాంకేతిక పద్ధతులపై కూడా విద్యార్థులకు చూపించి వివరించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ రాజు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొనారు.

# అమర పోలీసు వీరుల త్యాగాలు అందరికీ స్ఫూర్తిదాయకం

**-వేములవాడ రూరల్ ఎస్సై వెంకట రాజం**

**-వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించగా చెక్కపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పోలీసు చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా రూరల్ ఎస్సై వెంకట రాజం మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని మరియు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉత్సహకంగా పాల్గొన్నారు. గంజాయి,డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి కూడా అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల విద్యాధికారి కిషన్, ఉపాధ్యాయులు,వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఏఎస్ఐ మజీద్, బాపు రెడ్డి హెడ్ కానిస్టేబుల్, రిసెప్షన్ కానిస్టేబుల్ శంకర్, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ రాజశేఖర్, అసిస్టెంట్ రైటర్ లహరి ప్రియా తదితరులు పాల్గొన్నారు.






# గోదావరి నదికి హారతి

ధర్మపురి, ప్రభాతవార్త:





కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని గోదావరి నదికి బుధవారం దేవస్థానం పక్షాన హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం వేళలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వామివార్లకు అర్చకులు,వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం వేళలో దేవస్థానం నుండి అర్చకులు, అధికారులు, భక్తులు మంగళ వాయిద్యాలతో గోదావరి నది వద్దకు వెళ్లారు.గోదావరి తీరం వద్ద పూజలు నిర్వహించి, గోదావరి నదిలో దీపాలు వదిలారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, ఈవో శ్రీనివాస్, పాలకమండలి సభ్యులు మహేందర్, పోచయ్య,గణేష్, రవీందర్,సాయికిరణ్,శారద మహిళా మండలి సభ్యులు,వాసవి మహిళా మండలి సభ్యులు,కరీంనగర్ కు చెందిన తిరుమల సేవా గ్రూప్ సభ్యులు,పెద్ద పెల్లికి చెందిన శ్రీవల్లి సేవా గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోనరావుపేట పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

ప్రభాతవార్త కొనరావుపేట:



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకుని కోనరావుపేట పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ను సందర్శించిన పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు ఎస్.ఐ. ప్రశాంత్ రెడ్డి పోలీస్ శాఖ పనితీరుపై సమగ్ర అవగాహన కల్పించారు.పోలీస్ స్టేషన్ యొక్క దైనందిన కార్యకలా పాలు, నేర పరిశోధనలో పోలీస్ శాఖలో సాంకేతిక వినియోగం, స్టేషన్ పరిసరాలు మరియు పోలీసులు సమాజానికి అందిస్తున్న సేవలను గురించి ఆయన విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా, అత్యవసర సేవలకు డయల్ 100 వినియోగం గురించి, అలాగే సమాజంలో మంచి పౌరుడిగా ఉండ వలసిన లక్షణాల గురించి ఎస్.ఐ. ప్రశాంత్ రెడ్డి విద్యార్థులకు తెలియ జేశారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో పోలీసు వ్యవస్థ పట్ల, సామా జిక బాధ్యత పట్ల అవగాహన పెంచే ప్రయత్నం జరిగింది. విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తిరుమల్, పోలీస్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# నేర నియంత్రణకి యువత పోలీస్‌తో భాగస్వామ్యం కావాలి

■రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్

■గోదావరిఖని వన్‌టౌన్‌లో మెగా రక్తదాన శిబిరం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:





సమాజాభివృద్ధికి, నేరా నియంత్రణకి యువత పోలీస్‌తో భాగస్వామ్యం కావాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రామగుండం సిపి అంబర్ కిషోర్ హాజరై పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్‌లతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలీసు తమ విధి నిర్వహణలో ప్రజల రక్షణతో పాటు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా, పండగల సమయంలోనైనా ఎల్లవేళలా 24 గంటలు ప్రజల ధన మాన ప్రాణ రక్షణకై పోలీసులు విధులను నిర్వర్తిస్తారని, దానితో పాటు ప్రజలకు అత్యవసర సమయంలో, ప్రమాద ఆపద సమయంలో ప్రాణాల రక్షణ కొరకు, తల సేమియా వ్యాధిగ్రస్తులకు అవసరమైన రక్తం కోసం ఇలాంటి కార్యక్రమంలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఇక్కడున్న చాలామంది యువత పోలీస్ శాఖలో పనిచేయడానికి ఇష్టంతో ఆసక్తి తో ప్రయత్నించే వారున్నారు. మీలాంటి యువతను ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ అమరవీరులను స్ఫూర్తిగా తీసుకొని యువత బాధ్యతగా వ్యవహరిస్తూ ముందుకు వచ్చి పోలీస్‌కి సహకరించాలని సూచించారు. ఈ రక్తదాన శిబిరంలో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఎసిపి రమేష్, సిఐలు ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ఎస్ఐ రమేష్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, పోలీస్ స్టేషన్ సిబ్బందితోపాటు నగరానికి చెందిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువకులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా తల సేమియా వ్యాధిగ్రస్తులకు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐలు రమేష్, అనూష, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, అంతర్గాం ఎస్ఐ వెంకట్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప, జోన్ చైర్మన్ మల్లికార్జున్, రీజియన్ చైర్మన్ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు సద్వినియం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుతెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ కరీంనగర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆద్వర్యం లో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ....రాష్ట్రంలోనే అత్యధిక సామర్థం గల గోదాంల నిర్మాణం జగిత్యాలలో నిర్మాణం.జగిత్యాల చుట్టుపక్కల మార్కెట్ ల అభివృద్ధి..యావర్ రోడ్డు 1000 మీటర్ల మేర విస్తరణ పనులు చేపట్టడం జరిగింది.యావర్ రోడ్డు విస్తరణ కోసం తన వంతుగా కృషి చేస్తా..ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్ విషయం భూమిపూజకు కోరగానే ముఖ్యమంత్రి గారు భూమిపూజ చేస్తానని హామీ ఇచ్చారు.మక్కల కు 2400 మద్దతు ధర ను రైతులు ఉపయోగించుకోవాలి.కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మాదిరిగా మక్కలకు మద్దతు గా స్కీమ్ ఉండాలి.కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినా మక్కల సేకరణ రవాణా తదితర వ్యత్యాసం రాష్ట్రం పై భారం పడుతుందని, మార్క్ ఫెడ్ కు 2000 కోట్ల వరకు రాష్ట్ర ప్రభుత్వనికి నష్టం అని అన్నారు.ఇంటర్వెన్షన్ స్కీమ్ లో భాగంగా కేంద్రం



రాష్ట్ర పంట సేకరణ నష్టం భరించాలని నిధులు మంజూరు చేయాలని ఎంపీ అరవింద్ గారు చొరవ తీసుకోవాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, డి ఈ మార్కెటింగ్ ప్రకాశ్, డి ఈ సివిల్ సప్లై జితేందర్, ఎమ్మార్వో వరంధన్,ఏఎంసి సెక్రటరీ శ్రీనివాస్ రావు, పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,మాజీ ఏ ఎం సి ఛైర్మెన్ లు దామోదర్ రావు,నక్కల రవీందర్ రెడ్డి మాజీ జెడ్పీటీసీలు పెండెం రాములు,ముస్కు ఎల్లా రెడ్డి,మహేష్ నాయకులు గడ్డం నారాయణ రెడ్డి, పాక్స్ చైర్మన్ సందీప్ రావు,బాల ముకుందం, సుధాకర్ రావు, చిక్కుల భూమయ్యా మాజీ సర్పంచ్ లు ఎంపిటిసి లు రైతులు,గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టండి

◆దిగ్గజ సంస్థ ఒరికాకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం

మంథని ప్రభాతవార్త:

దేశంలోనే పారిశ్రామికాభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలుస్తున్న తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఆస్ట్రేలియా ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తున్న దిగ్గజ సంస్థ ఒరికా ప్రతినిధులను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. బుధవారం ఆస్ట్రేలియా చేరుకున్న రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మెల్‌బోర్న్‌లో పారిశ్రామిక పేలుడు పదార్థాల తయారీ మైనింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తదితర రంగాల్లో అంతర్జాతీయ అగ్రగామిగా ఉన్న ఆ సంస్థ సీఈఓ ఎండీ సంజీవ్ గాంధీ ఇతర ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణలో ఒరికా ప్రస్తుత కార్యకలాపాలు భవిష్యత్తు విస్తరణ ప్రణాళికలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఇన్నోవేషన్ టెక్నాలజీ హబ్‌లను ఏర్పాటు చేసేందుకు అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తెలంగాణ వైపు చూస్తున్నాయని, జీసీసీలు పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రం అత్యంత అనుకూలం. పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించే ప్రగతిశీల విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, ఎకో సిస్టమ్, స్థిరమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వం అందుబాటులో ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ సస్టెయినబిలిటీ మాన్యు ఫాక్చరింగ్ మైనింగ్ రంగాల్లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం తెలంగాణతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని ఆయన ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఒరికా సంస్థ సీఈఓ ఎండీ సంజీవ్ గాంధీ తెలిపారు. ఆస్ బయోటెక్ 2025 ఇంటర్నేషన్ కాన్ఫరెన్స్ లో కీలకోపన్యాసం చేసేందుకు ఆస్ట్రేలియాకు విచ్చేసిన మంత్రి శ్రీధర్ బాబును కంపెనీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.



# గంజాయి మొక్కల పట్టివేత..?

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ కృష్ణాల యంకు ఎదురుగా ఉన్న వీధిలో గల డైయిరి ఫామ్ లో గంజాయి మొక్కలు పట్టు కున్నట్లు సమాచారం. ఉత్త ర్‌ప్రదేశ్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులు సుమారు 10వరకు మొక్కలు పూల కుండలో నాటారు. ఈ పది మొక్కల్లో నాలుగు మొక్కలు నరకగా మరో ఆరు మొక్కలు పచ్చగా ఉన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారిని యూపీ కి చెందిన వారిని అదుపులోకి తీసుకొని మొక్కలను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలుస్తుంది.

# రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

-రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తాం

-ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి, మద్దతు ధర పొందాలి

-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

చందుర్తి అక్టోబర్ 22 ప్రభాతవార్త:

రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష యమని, రైతులు



పండించిన చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామ ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.చందుర్తి మండలం సనుగులలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఈ ఖరీఫ్ సీజన్ లో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. దాదాపు జిల్లా వ్యాప్తంగా 240 వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 మద్దతు ధర కల్పిస్తున్నామని తెలిపారు. సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా బోనస్ అందిస్తామని ప్రకటించారు. రైతులు అధికారుల సూచన మేరకు ధాన్యం తరలించాలని, తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు.రైతులకు వారికి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.రూ. 20 లక్షల కోట్ల రుణమాఫీ చేశామని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం రూ. 20 లక్షల కోట్ల రుణమాఫీ చేసిందని వెల్లడించారు. నూతన రేషన్ కార్డులు జారీ చేశామని, ఇప్పటికే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేశామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నామని, రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణకు అందరి సలహాలు, సూచనల మేరకు ముందుకు వెళ్తున్నామని వివరించారు. రాజన్నకు విశేష పూజలు, భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష యమని స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం,డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్ తాసిల్దార్ భూపతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ స్థానిక నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, బాణాల రవీందర్ రెడ్డి, నాగిరెడ్డి, అజయ్ రెడ్డి, ఎగోల పు శ్రీనివాస్, సంతపురి,సంటి దాసు,పట్టిమల రవి,రామిని సాయి, నాగరాజు, బొల్లిపల్లి నాగయ్య సింగిల్ విండో సీఈవో శ్రీ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.